

వేదాంగాలు
నిఘంటువు
జర్నలిస్ట్ పదకోశం


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100071352


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

జర్నలిస్టుల పదకోశం

(ఇంగ్లీషు-తెలుగు)

సంకలనం, సంపాదకుడు:

పరకాల సూర్యమోహన్

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

విజ్ఞాన్ భవన్, 4-1-435 బ్యాంక్ స్ట్రీట్

హైదరాబాద్-500 001.

ఉపోద్ఘాతం

ఇది జర్నలిస్టుల కోసం రూపొందించిన పదకోశం. మామూలు డిక్షనరీ కాదు. తెలుగు పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులు – ముఖ్యంగా జనరల్ డెస్క్‌లో పనిచేసే సబ్–ఎడిటర్లు రకరకాల న్యూస్ ఐటమ్‌లను అనువాదం చేస్తూ వుంటారు. ఆర్థిక, శాస్త్ర, వ్యావసాయక, సాంకేతిక రంగాలకు సంబంధించిన వార్తలతోబాటు రాజకీయ నాయకుల ప్రసంగపాఠాలు, హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చే ముఖ్యమైన తీర్పులు, బడ్జెట్ ప్రసంగాలు, అంతర్జాతీయ సమస్యలపై ప్రపంచాధినేతల ప్రసంగాలు, సంయుక్త ప్రకటనలు మొదలైనవాటిని సబ్–ఎడిటర్లు అనువాదం చేస్తున్నప్పుడు తరచుగా ఇబ్బందిపెట్టే మాటలు, ఫలానా మాటని ఎలా అనువాదం చేస్తే బావుంటుంది అని ఆలోచింపజేసే మాటల్ని మాత్రమే నేను సేకరించాను. వీటిలో ఆయా రంగాలకు సంబంధించిన సాంకేతిక పదజాలంతోబాటు అనుబంధంలో జర్నలిస్టులకు తమ రోజువారీ పనిలో అవసరమయ్యే పలు రంగాలకు సంబంధించిన సమాచారాన్నీ సేకరించాను.

సోవియట్ భూమి సంపాదకునిగా వున్నప్పుడు ప్రారంభించిన ఈ ప్రయత్నానికి, ఆ తరువాత నేను ఆంధ్రప్రభలో చేరినప్పుడు ఒక నిర్దిష్టరూపం వచ్చింది. ఆంధ్రప్రభలో పనిచేస్తున్నప్పుడు నేను అనువాదం చేసిన న్యూస్ ఐటమ్‌లను ఇతర దినపత్రికలలోని మిత్రులు ఎలా అనువాదం చేశారో, ఏ మాటను ఏ అర్థంలో వాడారో, నేను ఉపయోగించిన మాటలకు, నా మిత్రులు వాడిన మాటలకు తేడాగా అనిపిస్తే ఆ మాటల్ని పర్యాయపదాలుగా సేకరించాను.

ఈ పదకోశంలో నేను సేకరించిన పదాలే, రోజువారీ అనువాదంలో ఎదురవు తాయని నేను గ్యారంటీగా చెప్పలేను కానీ, అతి తరచుగా ఎదురయ్యే మాటలు, ఇబ్బందిపెట్టే మాటల్ని ఎక్కువగా ఇందులో పొందుపరిచాను.

అయినా ఇది ఎంతో నిర్దుష్టమైందని నేను చెప్పలేను. ఇందులో నా దృష్టికి రాని, నాకు తట్టని, నేను గమనించని లోపాలు వుండవచ్చు; నేను చేర్చవలసిన అంశాలు ఇంకా ఎన్నో వుండవచ్చు. తదుపరి ముద్రణలో, నా దృష్టికి వచ్చిన, తెచ్చిన వాటిని సరిదిద్దగలను.

ఈ పదకోశం తెలుగు జర్నలిస్టులకు, వారి రోజువారీ వృత్తిలో ఏ మాత్రం ఉపయోగపడినా నా ప్రయత్నం కొంతమేరకైనా ఫలించినట్టే. ఈ పదకోశం పత్రికా రచయితలకే కాక, అనువాదకులకు కూడా సాయపడగలదని ఆశిస్తున్నాను.

ఈ పదకోశం ప్రచురించిన విశాలాంధ్ర ప్రచురణాలయానికీ, ముఖ్యంగా శ్రీ పి. రాజేశ్వరరావు గారికీ, అడిగిన వెంటనే ముందుమాట రాయడానికి దయతో అంగీకరించిన ప్రముఖ పాత్రికేయులు శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ గారికీ, సంకలనంలో

అమూల్యమైన సూచనలు చేసిన నా తండ్రి, గురువు అయిన శ్రీ పరకాల పట్టాభిరామారావు గారికీ, నా ప్రయత్నంలో నన్ను ఎంతో ప్రోత్సహించిన నా శ్రీమతి వసంతకూ నేను ఎంతో కృతజ్ఞణ్ణి.

ఈ పుస్తకాన్ని పూజ్యులైన నా తలిదండ్రులు, శ్రీ పరకాల పట్టాభిరామారావు, శ్రీమతి అహల్యగార్లకు అంకితం ఇస్తున్నాను.

1995 లో 'పత్రికా రచయితల పదకోశం' వెలువడ్డాక ఎంతో మంది నా తోడి జర్నలిస్టులు, ప్రముఖ రచయితలు ఈ పుస్తకాన్ని విస్తృతపర్చాలంటూ ఎన్నో విలువైన సూచనలు ఇచ్చారు. వారి సూచనలతోబాటు మరెంతో అదనపు సమాచారాన్ని చేర్చి, ఓ నూతన గ్రంథంగా 'జర్నలిస్టుల పదకోశం' పేరుతో ఈ పుస్తకాన్ని మీకు అందిస్తున్నాను.

ఈ పదకోశానికి నా సోదర జర్నలిస్టుల ఆదరణ, ప్రోత్సాహం లభిస్తుందని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

- పరకాల సూర్యమోహన్.

Ugadi purashkar - '97

MADRAS TELUGU ACADEMY

(A Temple of Culture and a Symbol of Universal Integration)
25, Malony Road, T'Nagar, Chennai - 600 017

proudly presents

Khasa Subba Rao Memorial Award

For Journalism
for the year 1997
To

Sri. PARAKALA SURYA MOHAN, M.A.,
Sr. Sub-Editor, "The Indian Express", Chennai

for his excellence
in the field of Journalism

Shri. P. Obul Reddy Hon. Chairman, M.T.A	Dr. K. Viswanath Hon. President, M.T.A	Shri. Ravi Kondala Rao Hon. Secretary, M.T.A.

Shri. T.V.K. Shastry
Founder - Chief Convenor

పుట్టి నేర్చుకొనెనో పుట్టక నేర్చెనో.

భాగవతకర్త పోతనామాత్యుడు బాలకృష్ణుడి చేష్టలనే కాదు, వాడి మాటలను కూడా కనిపెట్టి ఉంటాడు: "పుట్టి నేర్చుకొనెనో పుట్టక నేర్చెనో/చిట్టి బుద్ధులిట్టి పొట్టి వడుగు/పొట్టనున్నవెల్ల బూమెలు..." అంటాడు! వాడివి 'తొక్కు పలుకులే' కావచ్చు మాటమీద మాట పుట్టుకురావడం చూచి (లేదా విని) అలా అనవలసి వచ్చింది! ఈ 'తొక్కుపలుకులు' పాత్రికేయ వృత్తిలో (జర్నలిజం) ప్రవేశించే వాళ్లక్కూడా అలవాటే. దానినే పండితులు కొందరు 'జర్నలిజే' అన్నారు. శ్రీశ్రీ కూడా 'పశువుకొక్క భాష/నిసువుకొక్క భాష/మానవుడికి మాత్రం సంఖ్యానంతపు పలుకుబళ్లు' అన్నాడు! ఈ "అనంత పలుకుబళ్ల"తోనే మానవుడు యంత్ర భాషాశాస్త్రానికి కూడా (Cybernetics) ఏతామెత్తాడు; మరమనిషిని అజరామరం చేస్తున్నాడు. అయితే ఈ 'అనంత పలుకుబళ్లు' ఒక్కరి చేతిమీదుగా పుట్టి పెరిగినవి కావు, మొత్తం మానవాళి వేల సంవత్సరాల నాగరికతలో వృద్ధిచేసుకున్న శాస్త్ర, సాంకేతిక, కళా, సాహిత్య, విజ్ఞానాది రంగాలలో అవసరంకొద్దీ ఎదిగివచ్చిన మాటల పోగులే ఈ పలుకుబళ్లు! మూగబాసల నుంచి యాగభాషలవరకు, రాగవరసలదాకా మాటలు మూటలుగా వచ్చిపడ్డాయి! అన్ని నదులూ సాగరముఖంగా సాగిపోయినట్లే, సర్వశాస్త్రాల పరిభాష క్రమంగా నిఘంటు సాగరంలో కలగలసి పోవలసివచ్చింది; ఒక్క తెలుగని ఏమిటి, సకల భాషలకూ (చివరికి సవరభాషకూ) ఏదో స్థాయిలో పెద్దగానో, చిన్నగానో నిఘంటువులు వెలశాయి. కాని అన్ని నిఘంటువులు ఒక ఎత్తు కాగా, పత్రికలలో పనిచేసేవారికి నిత్యమూ వార్తావాహినిలో ముమ్మరించే కొత్త పదాలకు అవసరమైన వ్యావహారికార్థాలను అందించడానికి ప్రత్యేక నిఘంటువుల అవసరం వచ్చింది. 18–19 శతాబ్దాలు సాధారణ నిఘంటువుల యుగంకాగా, 20–21 శతాబ్దులు విభిన్న శాస్త్రసాంకేతిక భాషా, పత్రికా భాషానిఘంటువుల, సమాచార, ప్రసార మాధ్యమాల శబ్దరత్నాకర యుగంగా సంభావించుకోవచ్చు; ఆధునికయుగంలో భాషాశాస్త్రంతో పాటు పత్రికా భాషాశాస్త్రమూ, ప్రచార మాధ్యమాల భాషాశాస్త్రమూ కూడా వృద్ధిచెందుతూ అభినవ "యాస్కులూ", అభినవ "అమరసింహులూ" రంగప్రవేశం చేసి నూతన పదకోశాలను అందిస్తున్నారు! సర్వకళలకూ, శాస్త్రాలకూ, సాహితీవేత్తలకూ, ప్రచారానికీ ముఖద్వారాలుగా పత్రికలు ఏనాడు ఉపయోగంలోకి వచ్చాయో ఆనాటినుంచీ సకలశాస్త్ర పరిభాషకు అవసరమైన అర్థాలమ సమకూర్చే జర్నలిస్టుల పదసంపదకూ ప్రత్యేక నిఘంటువులు అవసరమవుతూ వచ్చాయి; ఈ కృషిలో భాగమే – ఆంగ్లభాషలో ఎడిటర్లకూ, రచయితలకూ, గ్రంథకర్తల అవసరాలకోసమని ప్రత్యేక నిఘంటువును ఒక దశాబ్దం క్రితమే ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రచురించింది. ఫౌలర్ రాసిన "మోడరన్ ఇంగ్లీషు యూసేజీ"కి ఎంత ప్రాధాన్యం వుందో దీనికీ

అంత ప్రాధాన్యం వుంది; తెలుగులో సాధారణ నిఘంటువుల్లో "బ్రౌణ్యం" తరువాత చెప్పుకోదగినవి 'శబ్దరత్నాకరం', 'సూర్యరాయాంధ్ర నిఘంటువు'; అలాగే తెలుగులో మౌలిక వ్యుత్పత్తిపదకోశాలు కూడా వెలువడ్డాయి. కాని తెలుగులో పత్రికా నిఘంటువుల చరిత్రకు పదేళ్లకు మించిన వయస్సు లేదు. మొత్తం అన్ని ప్రసార మాధ్యమాలను కలుపుకొని ఒక బృహత్ నిఘంటు నిర్మాణానికి కూడా పునాదులు వేసుకోవలసిన అవసరం వుందని అంగలు పంగలు వేసుకుని సాగిపోతున్న నూతన సమాచార సాంకేతిక వ్యవస్థ నిరూపిస్తోంది, హెచ్చరిస్తోంది!

తెలుగులో పత్రికా భాషా నిఘంటువులకు బూదరాజు రాధాకృష్ణ శ్రీకారం చుట్టి 'ఈనాడు' వ్యవహారకోశం 1990లో వెలువరించగా, 1995లో సుబ్రమణియన్, కాచినేని రామారావుల సంపాదకత్వాన 1995లో తెలుగు భాషాభివృద్ధిపీఠం తరపున నిఘంటు నిర్మాణశాఖ ఆధ్వర్యంలో "పత్రికా భాషానిఘంటువు" వెలువడింది; తరువాత 1996లో ఎబికె – సతీష్‌చందర్‌ల సంపాదకత్వంలో పాత్రికేయుల ప్రత్యేక పదసంపదగా "పలుకుబడి" పేరిట ఒక నిఘంటువు వచ్చింది; ఆ పిమ్మట ఆచార్య చేకూరి రామారావు సంపాదకత్వాన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ తరపున (1998లో) "పత్రికా పదకోశం" సాధ్యమైనంత సమగ్రంగా తీసుకొచ్చారు. ఈ వరుసలో "జర్నలిస్టుల పదకోశం" అన్న మకుటంతో యువ పాత్రికేయుడు చిరంజీవి పరకాల సూర్యమోహన్ తొలి ముద్రణ పూర్తి చేసుకొని మరికొన్ని చేర్పులతో, మార్పులతో మరొక నిఘంటువు ప్రచురిస్తున్నారు. ఈ యువ నైఘంటికునిలో విశేషమేమంటే – ఆంగ్ల దినపత్రికలో ("హిందూ"లో) పనిచేస్తూ తెలుగులో పాత్రికేయుల కోసం ప్రత్యేక శ్రద్ధతో పదకోశ నిర్మాణానికి సాహసించడం! చిరంజీవి పరకాల ఎంతో పరిశోధించి పరిశ్రమించి 25 అధ్యాయాల్లో విలక్షణమైన నిఘంటువును పత్రికా సిబ్బంది అవసరాలకోసం దిద్ది తీర్చినందుకు అభినందనీయులు. అలా అని ఇది కేవలం పాత్రికేయులకు మాత్రమే పనికొచ్చే నిఘంటువుగా చెప్పేకంటే, సర్వీసు కమీషన్ పరీక్షలకు హాజరయ్యే ఉద్యోగార్థులకు కూడా ఉపకరించే పదకోశంగా చెప్పుకోవచ్చు! ఒకటేమిటి – సర్వశాఖల (అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల వివరాలు, తెలుగు సంవత్సరాలు, దేశాలు, పార్లమెంటులు, ఎబ్రివేషన్స్ – వాటి ఎక్స్‌పాన్షన్స్, కాలమానాలు, సమానార్థకాలు, వ్యతిరేకార్థాలు, జంటపదాలతో వచ్చే కొన్ని ఇబ్బందులు, వ్యవసాయశాస్త్ర పదజాలం, తెగుళ్ల సమాచారం, రకరకాల ఫోబియాలకు చెందిన పదాలు, విదేశీ నుడులు – నానుడులూ, పత్రికావృత్తిలోని ప్రత్యేక పారిభాషిక పదాలూ, బడ్జెట్ పదజాలం వగైరా) పదజాల సమన్వయం సూర్యమోహన్ కృషి ఫలితం. అయితే ప్రాంతాలవారీగా నిఘంటువులో జిల్లాలను పేర్కొనడం – అంతగా పండొలిచి నోటికి అందించడం – అవసరమా అనిపిస్తుంది! కొందరి దృష్టిలో పాత్రికేయులకు ఇన్ని ప్రత్యేక నిఘంటువులు అవసరమా అన్న అనుమానం రావచ్చు. కాని అన్ని నిఘంటువులూ ఒకే మూసలో పోసిరావు; ఒకటిగా వుండాలనీ లేదు, వుండవలసిన అవసరమూ లేదు. ఒక దాంట్లో చూసిన సమానార్థకాలకూ మరో దానిలోని వాటికీ పోలికలు వుండవచ్చు, అలాగే మరోచోట వ్యతిరేకార్థాల మధ్య ఇంకొకదానితో పోల్చినప్పుడు కొంత వ్యత్యాసమూ వుండొచ్చు.

ఒక నిఘంటువు ఇచ్చిన అర్థాన్ని మరో నిఘంటువు ఇవ్వకపోనూవచ్చు, అలాగే విశేషార్థాలూ యివ్వవచ్చు; ఒక నిఘంటువులో 'ఉరిమిన' పదం మరో నిఘంటువులో 'మెరుపు'గా అవతరించనూ వచ్చు. అర్థాలు బొత్తిగా మారిపోతే తప్ప [ఉదా: జయంతి, వర్ధంతి పదాలకు వ్యవహారంలో అర్థం ఒకటై, పదకోశాల్లో వేరొకటిగా వున్నట్టు.] స్థూలంగా ఎప్పటికప్పుడు కొత్తపదాలు పుట్టినప్పుడల్లా కొత్త అర్థాలూ అనుభవంలోకి వస్తూంటాయి; ప్రయోగ వైచిత్రిలో వింతపోకడలకూ అవకాశం వస్తుంది; అందుకు అనుగుణంగా నిఘంటువులూ సవరణలకు తలొగ్గుతూ వుంటాయి. అందువల్ల పదాలు, వాటి అర్థాలలో వుండే వైవిధ్యమే నిఘంటు నిర్మాణంలో కూడా జాలువారుతూంటుంది. అందువల్ల ఏ నిఘంటువునూ పూర్తిగా తోసిరాజనలేము! లోకోభిన్నరుచిః అన్న నానుడికి నిఘంటువులు ఒక ఉదాహరణ. ఇందుకు మరో చిన్న ఉదాహరణ – "గొడుగు" 'గిడుగు' శబ్దార్థాలు. "ఉభయభాషాప్రవీణ" అయిన పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి సంపుటీకరించిన "అచ్చ తెలుగుకోశం"లో (1979) ఎండాకాలంలో వేసుకొనేది "గొడుగు" అనీ, వర్షాకాలంలో వేసుకునేది "గిడుగు"అనీ, "జిడుగు" అనీ వాడుకలో వున్నట్టు రికార్డు చేశారు. [చూ: "అచ్చ తెలుగుకోశము": రెండవ సంపుటం]. ఆంధ్రభాషార్ణవాన్ని ఉదాహరిస్తూ ఇందుకు సోదాహరణంగా "---గొడుగన, గొడువన ఛత్రాఖ్య యడరుచుండు---/వర్షవారణనామమై వరలు గిడుగు, జిడుగనగ---" అని ప్రయోగం చూపారు!

అందుకే భాషాశాస్త్రవేత్తలయిన కొందరు "మానవ సంస్కృతిలో అత్యంత కీలకమైన అంశాల క్రోడీకరణకు మూలం – మాటలు, మాటల మూటలు" అన్నారు [జె. గూడీ, ఐ. వాట్: "The most significant elements of any human culture are channelled through words"]! ఈ మాటల్నే షేక్స్పియర్ "words, words, words" అని ప్రేలాపించుతూండేవాడు! ప్రతీకలు (symbols) ప్రపంచాన్ని ఏలుతూంటే, మాటలు పత్రికల్ని ఏలుతున్నాయి! మనం గొప్పగా రాయాలన్నా, రాసినదాని అర్థాన్నీ, అంతరార్థాన్నీ అంత గొప్పగానూ బట్వాడా చేయాలన్నా, పాఠకుడ్ని ఏదో మెప్పించడంగాక మనం అనుకున్నట్టుగా మెప్పించాలన్నా – పదాల తూకం, మాటల వాడకం, నడతలో వాటి వాలకం క్రమంగానూ, సక్రమంగానూ అమరాలని శైలీసారభానికి మారుపేరైన ఆర్.ఎల్. స్టీవెన్సన్ అన్నాడు! ఉండంత మాటలో కొండంత భావాన్ని చెప్పగల సంక్షిప్త శబ్దచిత్రానికి నిర్మాత మార్క్ట్వైన్. చమత్కార కథామంజరిని పెంచి పోషించిన ఈయన, పారితోషికాన్ని (డబ్బును) బట్టి పరిభాషను పోషించకూడదని చమత్కరిస్తూ "ఏడు సెంట్లు డబ్బు నాకు ముడుతుందిగదా అని 'సిటీ' అన్న పదం వాడవలసినచోట 'మెట్రోపోలిస్' అన్న పదం వాడబో"నన్నాడు; ఎలాగూ వచ్చే డబ్బులో తేడా వుండదన్నాడు. అలాగే అదే పైసాకు దొరికే "కాప్" అనే పదాన్ని మానుకుని "పోలీస్మాన్" అన్న పదం వాడలేనన్నాడు, ఆత్మలోకంలో దివాళా తనకు ఇష్టం లేదన్నాడు! కాగితాలు కాలిపోతాయి కాని, పదాలు రెక్కలు తొడుక్కుని ఎగురుతుంటాయన్నాడు బెన్జోసఫ్ అక్కీ!

అంతేగాక, నేడు అసంఖ్యాకంగా అనుక్షణం కొత్తపదాలు వాడకంలోకి వస్తు న్నాయి. ఇనఫర్మేషన్ టెక్నాలజీతో ఈ సద్దు మరింతగా పత్రికా రంగాన్నీ,

జీవన రంగాలనూ ముమ్మరిస్తోంది. ఇంతవరకూ అనేక నిఘంటువుల కెక్కని కొత్తపదాలు కొల్లలుగా ఇటీవల వచ్చిపడ్డాయి. ఉదా: Animatronics (Animation + Electronics + Robotiecs), Butterfly ballot, Butter week, Rorschach test, Glonets, Inforpreneur, Hacktivism, Infotainment, Knowbot, Techie etc.!! కొలది మాసాలనాడు మాత్రమే విడుదలైన పెంగ్విన్ డిక్షనరీ మరికొంత విలక్షణమైన మార్గం తొక్కింది; పదకోశాన్ని సర్వశాస్త్ర కళాక్షేత్రంగా భావించి ప్రాచీన పదసంపదతో సహా ఆధునికశాస్త్రాలు గుమ్మరిస్తున్న అనంత శబ్దరాశికి నూతనార్థాలు చూపించింది; పద ప్రయోగాల తీరుతెన్నుల్ని తెలిపింది; పెక్కు మాటలకు అర్థాలకు సందర్భోచితంగా అతికేట్టుగా పాఠకులకోసం ప్రసిద్ధ సాహితీమూర్తుల రచనలనుంచి ఉదాహరించి, నిఘంటువును బహుముఖీన శబ్దరాశిగా మలచింది! పదచరిత్ర, మాండలికాల స్వరూపాలు, నుడికారాల సొంపుసొంపులు, ఉచ్చారణ తీరుతెన్నులూ చూపాడు సంపాదకుడు రాబర్ట్ ఎలెన్. ఎందుకంటే, కొన్ని పత్రికా పదకోశాలు (ఉదాహరణకు) "ఆర్మగెడ్డాన్" అన్న పదానికి "అంతిమ యుద్ధం"/మహాసంగ్రామం అని సరిపెట్టుకున్నాయి గాని ఆ పదం పుట్టుపూర్వాలకు పోలేదు. కాని పెంగ్విన్ సంపాదకుడు అటువంటి చోట్ల పాఠకునికి హత్తుకునేలా సంక్షిప్త చరిత్రను రెండు వాక్యాల్లో అందించాడు. బైబిల్ కొత్త నిబంధనను (New Testament) పేర్కొంటూ చెస్టరన్ వాక్యాల్ని ఉదాహరించాడు: "I am still as much concerned as ever about the Battle of Armageddon, but I am not as much concerned about the General Election." అలాగే ఇటీవల "Anti-dictionary word book" అన్న పేరుతో (రచన సి. వెంకట్రావు, చార్టర్డ్ అక్కౌంటెంట్, భాషాభిమాని) ఒక విలక్షణమైన పదకోశం వచ్చింది. ఇందులో అతి అరుదైన పదాలున్నాయి, ప్రయోగాలున్నాయి, సాధారణార్థంలో ప్రయోగించని మాటలకు అర్థాలూ, నానార్థాలూ వున్నాయి. ఇది విద్వత్‌గోష్ఠుల, విశ్వవిద్యాలయాల పరిధుల్ని అతిక్రమించి సాగిన కొత్త కూర్పు. [ఉదా: Economic Refugee, food-terrorist, green-mail, Agridisarmament, Alphaman, Zombie food, Watchpoodle, Villagization etc]. మనం ఇంతటి పదసంపదకు వారసులం కావాలంటే నిరంతర అధ్యయనం, అభ్యాసం పాత్రికేయులకు కూసువిద్య కావాలి! సృష్టికి ప్రతిసృష్టి అంటే పదసృష్టే సుమా!

- ఎ.బి.కె. ప్రసాద్
సీనియర్ ఎడిటర్,
గ్రంథకర్త.

* * *

పత్రికా రచయితల పదకోశం పై శ్రీ నండూరివారి వ్యాఖ్య

Journalism is a most challenging profession. ఈ సుభాషితం ఎవరబ్బా అన్నది? ఎవరో ఏమిటిలెండి. నేనే ఎప్పుడో అనుంటాను.

ఆ మాటకొస్తే, నేనేకాదు. ప్రతి జర్నలిస్టూ ఎప్పుడో ఒకప్పుడు ఈ మాట అనే వుంటాడు; అట్టే మాట్లాడితే, ఎప్పుడో ఒకప్పుడు కాదు, ప్రతిరోజూ ఒకసారైనా అనుకుంటూనే వుంటారు.

నిజమే మరి. Journalism is a most challenging profession. జర్నలిజం అడుగడుగునా ఒక సవాల్. ఇంతలో ఎక్సయిట్‌మెంట్, ఇంతలో డిప్రెషన్, క్షణంలో పొంగిపోవడం, క్షణంలో కుంగిపోవడం.

జర్నలిస్టులపై రాజకీయమైన ఒత్తుడులో సాంఘికమైన సవాళ్ళు మొదలైనవి అలా వుంచండి. వృత్తిగతమైన సవాళ్లు, సమస్యలు సవాలక్ష, Never a dull moment in Journalism.

మళ్లీ జర్నలిస్టులలోనే రెండు రకాలవారుంటారు. ఒకరు రిపోర్టర్లు, మరొకరు సబ్ ఎడిటర్లు. వారి సమస్యలు వేరు, వీరి సమస్యలు వేరు.

ఒక వార్తను సాదా సీదాగా వ్రాయాలా, డ్రమెటైజ్ చేయాలా; తెలిసింది తెలిసినట్లుగా పూర్తిగా వ్రాయాలా, లేక అలా వ్రాస్తే కొంపలంటుకుంటాయి కనక, కొంతదాచి, కాస్త అచితూచి వ్రాయాలా; కాస్తంత భాషా పాండిత్యం ఒలకబోయవచ్చునా; లేక పొడిపొడి మాటలతో వ్రాస్తే సరిపోతుందా; వార్తను మూడు ముక్కలలో ముక్తసరిగా ముగించాలా లేక పాఠకుడిని ఊరిస్తూ ఊరిస్తూ పెంచి వ్రాయాలా – ఇవి ప్రతి రిపోర్టరుకు వార్త వ్రాసేటప్పుడు ఎదురయ్యే ప్రశ్నలు.

ఇక రెండో రకం జర్నలిస్టులు సబ్ ఎడిటర్లు, సారీ – రెండోరకం జర్నలిస్టులంటే, సబ్ ఎడిటర్లు రిపోర్టర్లకంటె తక్కువ రకంవారని కాదు నా ఉద్దేశం. నిజానికి ఈ రెండు వర్గాల జర్నలిస్టులలోను పిసరంత rivalry, కొసరంత Jealousy లేకపోలేదనుకోండి. రిపోర్టర్లు, సబ్ ఎడిటర్లు ఎవరికి వారే తామే గొప్ప అనే పోజు పెడతారు. "వార్తలు ఆఫీసుల్లో నాలుగ్గోడలమధ్యా జరగవు. ఆరుబయట, రోడ్లమీద, సభాస్థలాలలో, ఎక్కడెక్కడో అడవుల్లో, అజ్ఞాత ప్రదేశాల్లో జరుగుతాయి. అవన్నీ కష్టపడి తిరిగి సేకరించి తెచ్చేదెవరు, మేమేకదా? మేము వార్తలు తీసుకురాకపోతే మీరు పేపరు ఎలా నింపుతారు, వ్యాసాల్తోనా, సంపాదకీయాల్తోనూనా? అవన్నీ

ఎవరిక్కావాలి? కావల్సివచ్చినా, హాట్ హాట్ వార్తల తర్వాతే కదా అవీ?" అని కొంచెం సుపీరియారిటీ పేస్ పెడతారు రిపోర్టర్లు. కాని, సబ్ఎడిటర్లేనా తక్కువ తిన్నది? "అవునయ్యా, మీరు తిరిగి తిరిగి వార్తలు తెస్తారు నిజమే. కాని, మీరు తెచ్చే వార్తలు మాకు – అంటే పేపరుకి – వట్టి ముడిసరుకు. అదంతా as it is గా అచ్చేస్తే, అచ్చేసినట్టే వుంటాయి. మీకు ఏ వార్త ఎంత వ్రాయాలో తెలియదు. ఎలా ప్రారంభించాలో, ఎలా ముగించాలో తెలియదు. మీరు తెచ్చిన ముడిసరుకును ఒక పద్ధతిలో తీర్చి దిద్ది, భాషకి మెరుగులు దిద్ది, డ్రమటిక్‌గా మొదలుపెట్టి, సెన్సేషనల్‌గా ముగించి, ఆకర్షణీయమైన హెడ్డింగ్‌లు పెట్టి, ప్రజలకిచ్చే దెవరు, మేమేకదా? సబ్ఎడిటర్లు లేకపోతే పేపరు ఎలా వస్తుంది?" అంటారు సబ్ఎడిటర్లు.

ఇవన్నీ ఇంటర్నల్ ప్రొఫెషనల్ రైవల్రీలు. సబ్ఎడిటర్లూ ముఖ్యమే, రిపోర్టర్లూ ముఖ్యమే. ఈ సంగతి ఎవరైనా సరే, ఒప్పుకోక తప్పదు.

ఇదంతా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే – వార్తాపత్రికలో సమాన ప్రాముఖ్యం కలిగిన రిపోర్టర్లు, సబ్ఎడిటర్లలో ఎవరి సమస్యలు వారివి. రిపోర్టర్ల సమస్యలలో కొన్నిటిని పైన పేర్కొన్నాను. ఇక సబ్ఎడిటర్ల సమస్యలు. ఇందులోను వెర్నాక్యులర్ జర్నలిజంలో–తెలుగు దినపత్రికలలో–పనిచేసే సబ్ఎడిటర్ల సమస్యలు వేరుగా వుంటాయి. వీరు ఎదుర్కొనే సమస్యలలో ముఖ్యమైనవి అనువాద సమస్యలు. తెలుగు వార్తా పత్రికలకి, విధిగా, అనివార్యంగా, అధికభాగం వార్తలు – అంటే జాతీయ, అంతర్జాతీయ వార్తలు – ఇంగ్లీషులో వస్తాయి. పి.టి.ఐ, యు.ఎన్.ఐ. వంటి వార్తా సంస్థలు ఇంగ్లీషులో పంపించే వార్తలను తెలుగు చేయవలసిన బాధ్యత సబ్ఎడిటర్లదే. అలా వార్తల్ని తెలిగించే సందర్భంలో వారు ఎదుర్కొనే సమస్యలు ఇన్నీ అన్నీ కావు.

ఇంగ్లీషు వార్తని తెలుగుచేయడం ఒక ఆర్ట్. "అనగననగ రాగమతిశయిల్లుచు నుండు"అన్నట్టు ప్రాక్టీస్ చేయగా చేయగా ఈ ఆర్ట్ బైహార్ట్‌గా వచ్చేస్తుంది. అయినా, సమస్యలు సమస్యలే. ఇవాళ వచ్చిన సమస్య రేపురాదు. ఎందుకంటే, ఇవాళ వచ్చిన మాట రేపురాదు. ఎప్పటికప్పుడు కొత్తే. అనువాదకుడికి ఎప్పటికప్పుడు పరగడుపే.

ఇంగ్లీషులోని వార్తని అనువదించేటప్పుడు మూలంలో వున్నదాన్ని అనవసరమనుకుంటే వదిలేయనైనా వదిలేయవచ్చుగాని, లేనిదాన్ని చేర్చరాదు. డ్రమటిక్ ఎఫెక్ట్‌కోసంగాని, అది అనువాదం అని తెలియకుండా చేయడానికిగాని, కాస్తంత సొంత పైత్యం వెలిగించవచ్చుగాని, మరీ అభూతకల్పనగా అనిపించేటంత లైసెన్సు తీసుకోరాదు. అలా మరీ మితిమీరిన స్వేచ్ఛానువాదం అయితే, ఈ వార్త నిజమేనా, లేక సబ్ఎడిటర్‌గారి స్వకపోలకల్పనా అని, వార్త క్రెడిబిలిటీని సందేహించవలసి వస్తుంది.

మరీ స్పెసిఫిక్‌గా అనువాద సమస్యల్ని పేర్కొనాలంటే – ముఖ్యంగా చెప్పవలసినవి ప్రతి ఇంగ్లీషు మాటకి సరైన తెలుగుమాటని ఎంపికచేసుకోవడం; అదివరకే తెలుగులో సరైన మాట లేకపోతే కొత్తమాటని coin చేసుకోవడం. అందులోనూ తీరుబడిగా

ఒక రోజంతా ఆలోచించి, వారినీ వీరినీ సంప్రదించి, సరైన మాటను ఉపయోగించడం కాదు. Newspaper production is a race with time. పైగా Time and translation wait for nobody. క్షణాల్లో అనువాదంచేసి, అలా అనువాదం చేస్తూనే, సరైన విధంగా ఎడిట్‌చేసి పడెయ్యాలి.

అందువల్ల ప్రతి సబ్‌ఎడిటరూ అటు ఇంగ్లీషులోనూ, ఇటు తెలుగులోనూ సమానమైన పాండిత్యం సంతరించుకుని వుండాలి. భాషలో పాండిత్యమేకాదు, విషయపరమైన పాండిత్యంకూడా సంపాదించుకుని వుండాలి. పొలిటిక్స్, ఎకనామిక్స్, ఫిజిక్స్, అస్ట్రానమీ, మెడిసిన్, సోషియాలజీ, ఆంత్రొపాలజీ, లిటరేచర్, హిస్టరీ, జాగ్రఫీ, జియాలజీ – ఒకటేమిటి – Every thing under the Sun and also above the Sun - సబ్‌ఎడిటర్‌కి కాస్తంతయినా తెలిసివుండాలి. అంటే ప్రతి సబ్‌ఎడిటరూ ఒక చిన్నసైజు సర్వజ్ఞుడు అయివుండాలి. Mr. Know All అనిపించుకొనడానికి ప్రయత్నించాలి. Every thing of Everything ఎలాగూ మానవసాధ్యంకాదు కనుక, Everything of Something తెలుసుకోవడం కూడా జర్నలిజానికి అంతగా ఉపకరించదు కనుక, Something of Everything తెలుసుకొనడానికి సబ్‌ఎడిటర్లు ప్రయత్నించాలి. లేకపోతే అనువాద సందర్భంలో పప్పులాంటి తప్పులో కాలేస్తారు. తాము అభాసుపాలై, పత్రికనీ, పత్రికాసంపాదకుడిని, పత్రికబాసునీ కూడా అభాసుపాలు చేస్తారు.

అటువంటి Something of Everything అనిపించుకునే General Knowledge కోసం, తెలుగు జర్నలిస్టులకు ఉపయోగపడే పుస్తకాలు ఎన్నయినా రావలసివుంది. వీటిని ప్రత్యేకంగా అనుభవజ్ఞులైన జర్నలిస్టులే వ్రాస్తే బాగుంటుంది. జర్నలిస్టులు వ్రాయడమే న్యాయం కూడా. జర్నలిస్టులకోసం, జర్నలిస్టులు వ్రాయక ఇంకెవరు వ్రాస్తారు? జర్నలిస్టుల సమస్యలు జర్నలిస్టులకంటే ఎవరికి బాగా తెలుస్తాయి?

ఇదుగో, అటువంటి ఉపయుక్త గ్రంధావళి దిశగా మరొక ముందు అడుగు నా మిత్రుడు పరకాల సూర్యమోహన్ సంకలనం చేసిన "పత్రికా రచయితల పదకోశం." డెస్క్ దగ్గర కూర్చుని, బుగ్గన కిళ్ళీ బిగించి, సిగరెట్‌పై సిగరెట్ దమ్ము లాగుతూ, తల ఓరగా వంచి, తదేకంగా, పిటిఐ, యుఎన్ఐ వార్తలో, సిండికేటెడ్ వ్యాసాలో, మరొకటో, ఎడిట్‌చేస్తూనే అనువాదంచేస్తూ, అనువాదం చేస్తూనే ఎడిట్ చేస్తూ, డ్రడ్జరీకి లోనయ్యే జర్నలిస్టులకు చీకటిలో చిరుదివ్వెలా ఉపయోగపడగలదని ఆశించడానికి వీలైనదిగా ఈ సంకలనాన్ని సంకల్పించారు సూర్యమోహన్‌గారు. మామూలుగా వార్తానువాద సందర్భంలో వచ్చే ఇంగ్లీషు మాటలకు సరైన తెలుగు మాటలను, లేదా వివరణాత్మకమైన అర్థాలను సేకరించి, కొత్తగా రూపొందించి, ఇందులో సంకలించారు. ఇది సర్వసమగ్రంకాదని వేరే చెప్పనక్కరలేదు. జర్నలిస్టులకోసం ఉద్దేశించిన ఏ పదకోశం ఎప్పుడూ సర్వసమగ్రం కాజాలదు. ఎందుకంటే ఎప్పటికప్పుడు ఎన్నో కొత్త మాటలు ఇంగ్లీషువార్తలలోకి వచ్చి చేరుతున్నాయి. ఇంగ్లీషు వార్తల ద్వారా ఇంగ్లీషు భాషలోకి చొచ్చుకువస్తున్నాయి.

1957 కు ముందు ఇంగ్లీషులో Sputnik అనే మాట లేదు. Soyuz కూడా లేదు. ఇలాంటి మాటలు ముందు "వార్తలలోని మాటలై" ఆ తర్వాత భాషలో చేరుతాయి. అందుచేత జర్నలిస్టుల పదకోశాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోవలసిందే. పైగా ఈ పుస్తకం ఈ కోవకి చెందిన తెలుగు జర్నలిజం గ్రంథాలు రెండు మూడింటిలో రెండోదో, మూడోదో. అది అలా వుంచి ఇది సూర్యమోహన్ తొలిప్రయత్నం. మొదటి ఎడిషన్. దీన్ని ఇంకా పెంచవలసిన అవసరం, ఇంకా ప్రామాణికంగా పెంపొందించవలసిన అవసరం కూడా వున్నాయి.

ఇంగ్లీషు మాటలకి తెలుగు మాటలు, తెలుగు అర్థాలే కాక, సూర్యమోహన్ ఇంకా ఎంతో విలువైన అనుబంధ సమాచారాన్ని ఈ గ్రంథంలో చేర్చారు. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు, వాటి రాజధానులు, వాటి కరెన్సీలు, వాటి పార్లమెంటులు, వాటి కాలమానాలు మొదలైన ఉపయుక్త సమాచారం కూడా ఇందులో వుండడం వల్ల జర్నలిస్టులకు ఇదొక ready reckoner లాగా ఉపయోగపడుతుంది.

నండూరి రామమోహనరావు

ఇందులో...

★ ★ ★

1. జర్నలిస్టుల పదకోశం

A

A fortiori గట్టి కారణం
A la carte మెనూ ప్రకారం
Ala mode ఫాషన్ లేదా ఆచారం ప్రకారం
A little కొంచెం
AM (Ante meridian) ఉదయం
A priori సంఘటన పూర్వాపరాలు
A severe school కఠిన పాఠశాల
A talented organiser దక్షతగల కార్యకర్త
Ab initio మొదటినుంచి
Abase తక్కువ చేయు, హీనపరచు, దుర్వినియోగ పర్చు
Abatement తగ్గించడం
Abatement of tax పన్నులు తగ్గించడం
Abbreviations సంక్షేపణాలు
Abdicate త్యజించడం
Abdomen పొత్తికడుపు
Abduction చట్టవిరుద్ధంగా అపహరించడం, బలాత్కార అపహరణ
Aberration సాంప్రదాయానికి విరుద్ధంగా
Abetter తోడుదొంగ, నేరస్తునికి సాయపడువాడు
Abeyance తాత్కాలికంగా రద్దు చేయడం, అనిశ్చిత పరిస్థితి, ప్రస్తుతం అమలులో లేని
Abiding contribution చిరకాలం నిల్చే తోడ్పాటు, దోహదం
Abilities శక్తి సామర్థ్యాలు
Abject నికృష్ట, దయనీయ
Abjure త్యజించు, తిరస్కరించు
Able-bodied దృఢకాయులు
Abolition of exploitation దోపిడీ విధానం రద్దు
Abominate ద్వేషించడం
Aboritive trial తీర్పు ఇవ్వకుండా కేసు ఆగిపోవడం
Aborted coup విఫలమైన తిరుగుబాటు
Abortion గర్భ స్రావం
Above all అన్నిటికన్నా ముఖ్యంగా, ప్రప్రధానంగా, అన్నిటికి మించి, పైగా
Above and beyond అదనంగా, అవసరానికి మించి
Above suspicion ఎంతో నిజాయితీగల, అనుమానించ వీలులేని
Abrasion అరిగిపోవడం, తరిగిపోవడం
Abrogate రద్దుచేయడం
Abscess కురుపు,వ్రణం, చీము
Absent minded పరాకు, పరధ్యానం
Absentee landlord పరోక్ష భూస్వామి, గైరుహాజరు భూస్వామి
Absolute accuracy నిరపేక్షకరమైన యదార్థత
Absolute idea శుద్ధభావం
Absolute majority పూర్తి మెజారిటీ
Absolute monopoly పూర్తి గుత్తాదిపత్యం
Absolute terms (in) నిరపేక్షంగా
Absolve నిర్దోషి అని చెప్పడం
Abstain గైరు హాజరు కావడం
Abstinance పరిత్యాగం, నిగ్రహం
Abstract అనిర్దిష్ట, అమూర్త
Abstract bill సంగ్రహ ఓట్లు
Absurd అసంబద్ధమైన
Abuse దుర్వినియోగం, దూషణ
Abyss అంతులేని అగాధం
Acacia తుమ్మచెట్టు
Academy of sciences విజ్ఞాన శాస్త్రాల అకాడెమీ
Accede అంగీకరించడం, కట్టుబెట్టడం

Accelerate సత్వరంగా, త్వరితంగా
Accept స్వీకరించు
Accessible అందుబాటులో
Accident insurance ప్రమాదబీమా
Acclaim అభినందన, పొగడ్త
Accolade ప్రత్యేక పొగడ్త
Accomplices దుష్కార్యంలో భాగస్వాములు, తోడినేరస్తుడు
Accomplishments విజయాలు
Accord ఒప్పందం
Account for వివరించడం
Accountability జవాబుదారి
Accredition అధీకృత, అధికార ప్రాతినిధ్యం
Accumulation of capital పెట్టుబడి పోగు బడడం, పెట్టుబడి సమీకరణ
Accused నేరస్తుడు, నిందితుడు, ముద్దాయి
Achievement motivation సాధించాలనే తపన, సాధించవలసిన ఆవశ్యకత
Achilles tendon పిక్క కండరం
Achilles' heel లోపం, బలహీనత, ఆయువు పట్టు
Acid rains ఆమ్ల వర్షాలు
Acid test కఠినపరీక్ష, అగ్నిపరీక్ష
Acme ఉన్నత, శిఖరాగ్ర
Acoustic nerve ధ్వనినాడి
Acoustical energetics ధ్వనిశక్తి శాస్త్రం
Acquiesce నోరెత్తకుండా అంగీకరించడం
Acquired property స్వార్జితపు ఆస్తి
Acquitted నిర్దోషిగా విడుదల చేయడం
Acrphobia ఎక్కువ ఎత్తు అంటే భయపడడం
Act one's age వయస్సుకు తగ్గట్టు వ్యవహరించడం
Act upto అనుగుణంగా వ్యవహరించడం
Action taken report (ATR) తీసుకున్న చర్యల నివేదిక
Active part క్రియాశీలపాత్ర, చురుకైనపాత్ర
Active participation క్రియాశీలంగా పాల్గొనడం, క్రియాశీల భాగస్వామ్యం
Actively చురుకుగా, క్రియాశీలంగా
Actively support క్రియాత్మకంగా సమర్థించడం
Actual observation వాస్తవిక పరిశీలన
Actuated ప్రేరణ స్ఫూర్తి
Acumen నైపుణ్యత
Ad idem ఒప్పందంతో
Ad infinitum అపరిమితంగా, అడ్డూ అదుపు లేకుండా
Ad nauseam విసుగు పుట్టించే విధంగా, అసహ్యం, మొహం మొత్తడం
Ad valorem విలువ ప్రకారం
Ad varolem duty and taxation దిగు మతులపై సుంకాలు, ఉత్పత్తుల విలువకు తగిన సుంకం విధించడం
Adam's ale నీరు
Adam's apple మెడ దగ్గర థైరాయిడ్ గ్రంధి కాయలా కనపడటం
Adapt అనుగుణంగా, అనుసరించడం
Add fuel to fire మండే కట్టెని ఎగదోయడం, అగ్నికి ఆజ్యం
Add insult to injury పుండుమీద కారం చల్లడం
Added value tax సమీకృత విలువపై పన్ను
Adder విషసర్పం
Addisons's disease మూత్రపిండాల వ్యాధి
Addition కూడిక
Additive method సంకలిత పద్ధతి
Adenoids ముక్కులో కొయ్యకండలు పెరగడం
Adept నేర్పరి
Adjourn sine die నిరవధికంగా వాయిదా పడడం
Adjournment వాయిదా
Adjure విజ్ఞప్తి చేయడం, ఆజ్ఞాపించడం
Adjustments సర్దుబాటులు
Administered price ఉత్పత్తిదారు నిర్ణయించే ధర, నియంత్రిత ధర
Admission ప్రవేశం, అనుమతి, అంగీకరించడం, ఒప్పుకోవడం
Admonish చివాట్లు, మందలింపు
Ado గందరగోళం, ఆందోళన
Adolescents తరుణవయస్కులు
Adopt అనుసరణ, దత్తత
Adulate అతిగా పొగడడం, ముఖస్తుతి
Adult suffrage వోటు హక్కు, వయోజన
Advance పురోగమనం
Advance money బయానా

Advance training పురోగామి శిక్షణ, ఉన్నత స్థాయి శిక్షణ

Advanced ప్రవర్ధిత, పురోగామి, ఉన్నతస్థాయి

Advanced in years వృద్ధాప్యం, పెద్దతనం

Advanced methods పురోగామి పద్ధతులు, ఉన్నతస్థాయి పద్ధతులు

Adversary ప్రత్యర్థి

Adverse ప్రతికూలం, విరుద్ధ, వ్యతిరేకత

Advert ప్రస్తావిస్తూ (లోగడ పేర్కొన్నదానిని)

Adviser సలహాదారు

Advocate న్యాయవాది

Aerobic వాయుగత, ప్రాణవాయువుకు సంబంధించిన, చురుకుగా

Aerodynamics వాయుగతి శాస్త్రం

Aerolites ఉల్కలు

Aesthetic education కళాబోధ

Aesthetic poetry రసాత్మక కవిత్వం

Aesthetic sensibilities రసాభిజ్ఞతాశక్తులు

Aesthetic views రసాభిజ్ఞతా భావాలు

Affair d'amour ప్రేమవ్యవహారం

Affidavit అఫిడవిట్, ప్రమాణపత్రం

Affinity సాన్నిహిత్యం, సన్నిహితతత్వం

Affinity of position సన్నిహిత వైఖరులు

Affinity of views భావ సాన్నిహిత్యం

Affirm (to) చాటిచెప్పడం, ధ్రువపరచడం

Affluent సంపన్న

Affluent society సంపన్న సమాజం

Aficionado అభిమాని, ఉత్సాహవంతుడు

Afore mentioned లోగడ పేర్కొన్నవిధంగా

Afore said లోగడ చెప్పినవిధంగా

Afterbirth మావి

Agate గోమేధికం

Age old ప్రాచీన

Age old economic backwardness యుగయుగాల ఆర్థిక వెనుకబాటుతనం

Agglomerative forces కేంద్రీకృత శక్తులు

Aggrandisement గొప్పతనాన్ని, సంపదను పెంచుకోవడం

Aggravate విషమించడం

Aggregate మొత్తం

Aggregate analysis సమిష్టి·విశ్లేషణ

Aggression దురాక్రమణ

Aggresive nationalism దురాక్రమణ పూరిత జాతీయవాదం

Aggrieved party నష్టపడిన కక్షిదారు

Agility చురుకుదనం

Agitation ఆందోళన

Agnostic దేవునిపట్ల నమ్మకం లేనివాడు

Agoraphobia బహిరంగ ప్రదేశాలంటే భయపడటం

Agrarian వ్యావసాయక

Agreed in principle సూత్రప్రాయంగా అంగీకరించడం

Agricultural social sector సామాజికీకృత వ్యవసాయరంగం

Agronomics పంటలు లేదా నేల నిర్వహణశాస్త్రం, వ్యవసాయ నిర్వహణశాస్త్రం

Agronomy భూసార నిర్వహణ, పంటలు పండించడం, వ్యవసాయ శాస్త్రం

Agrostoloty వివిధ రకాల గడ్డి అధ్యయన శాస్త్రం

Ague మలేరియాకు పాతపేరు

Agust body గౌరవప్రదమైన సంస్థ

Aid and abet వత్తాసు, సమర్థన, పెంచి పోషించడం, దుష్ప్రేరణ

Aide-de-camp (A D C) అంగరక్షకుడు

Aims లక్ష్యాలు

Air continental ఖండాంర్గత వాయువు

Air equatorial భూమధ్యరేఖాప్రాంత వాయువు

Air mass వాయురాశి

Ajoic era నిర్జీవ దశ

Akin వాస్తవాన్ని పోలిన, అదేవిధమైన

Alacrity సందడి

Albeit అయినప్పటికీ

Alcohol సారాయి

Alderman పౌరప్రముఖుడు, పెద్ద

Al fresco ఆరుబైట, తాజాగా

Algebra బీజగణిత శాస్త్రం

Alias ఉరఫ్

Alien అన్య, విదేశీ

Alien ideas అన్యవర్గ భావాలు

Alienate (to) అన్యాధీకరించు, పరాయీకరణ

Alienation అన్యాక్రాంతం

Alligator మొసలి

Alight from, at దిగడం
Alimentary canal అన్నవాహిక
Alimony మనోవర్తి
Alkali క్షారం
All agog ఆదుర్దా
All but దాదాపుగా
All embracing సర్వవ్యాపితమైన
All oppressed nations సకల పీడిత జాతులు
All people and nations of the world సమస్త దేశాల ప్రజలు, జాతులు
All pervasive atmosphere సర్వవ్యాప్తమైన వాతావరణం
All round development of individual వ్యక్తి సర్వతోముఖవికాసం
All the rage వేలం వెర్రి, ఎంతో ప్రాచుర్యం పొందిన
All the time నిరంతరం
All together సమష్టిగా, అంతాకలసి
Allegiance విధేయత
Alleviate ఉపశమనం కలిగించడం
Alliance బాంధవ్యం, పొత్తు, ఒప్పందం
Alloy మిశ్రమ లోహం
Allude పరోక్షంగా ప్రస్తావించడం
Allusion ప్రస్తావన, సూచన
Ally బంధుశక్తి, మిత్రము
Alma matter విశ్వవిద్యాలయం
Almanac పంచాంగం
Almund బాదం పప్పు
Alpha and omega ఆదినుంచి అంతంవరకూ
Already ఇదివరకే
Altar బలిపీఠం
Alter మార్పు చేయడం
Altercation ఘర్షణ, పోట్లాట
Alternate days రోజువిడిచి రోజు
Alternative ప్రత్యామ్నాయం
Alternative uses ప్రత్యామ్నాయ ప్రయోజనాలు
Altimeter ఎత్తును కొలిచే సాధనం
Altitude ఎత్తు
Altogether సంపూర్ణంగా, మొత్తంమీద
Altruism పరహిత తత్వం, పొరుగువాడికి తోడ్పడే ధోరణి
Alum పటిక
Amalgamated enterprises సమ్మిళిత పరిశ్రమాదులు
Amalgamation సంయోగము
Amaranthus తోటకూర
Amaranth పెంగల్వ పువ్వు
Amateur ఔత్సాహిక
Amazed దిగ్భ్రాంతి చెందడం
Ambassador రాయబారి
Ambiguous అస్పష్టమైన
Ambivalance రాగద్వేషాలు
Ambush మాటువేసి దాడిచేయడం
Amendment సవరణ
Amicable settlement సమరస పరిష్కారం
Aminocentesis గర్భంలోని బిడ్డ లింగ నిర్ధారణ పరీక్ష
Ammeter విద్యుత్ప్రవాహాన్ని కొలిచే సాధనం
Ammonium chloride నవాసారం
Ammunition మందుగుండు
Amnesty క్షమాభిక్ష
Amphibious ఉభయచరం, భూజలచరం
Amply పుష్కలంగా
Amputation కాలు, చేయి కోసివేయడం, తీసివేయడం
Amulet తాయెత్తు
An account to settle పగ తీర్చుకోవడం
An appropriate level తగిన స్థాయిలో
Anemia రక్తహీనత
Anaesthetist మత్తుమందు ఇచ్చే డాక్టర్
Analgesic నొప్పి నివారిణి, నొప్పి, బాధ తగ్గించే మందు
Analysis విశ్లేషణ
Analytical proof విశ్లేషణాత్మక రుజువు
Anaranthus weevil ముక్కుపురుగు
Anarchism అరాచక వాదం
Anarcho-syndicalism అరాచకవాద సిండికలిజం
Anathema శాపం
Anatomy శారీరక శాస్త్రం
Ancestral property పిత్రార్జిత ఆస్తి
Anchor లంగరు

Ancient continental society ప్రాచీన ఖండ సమాజం
Androphobia పురుష భయం
Anemmometer గాలివేగాన్ని, దిశను కొలిచే సాధనం
Anguish మానసిక వ్యధ
Angular diagram కోణీయ పటం
Animadversion ప్రతికూల విమర్శ
Animus తీవ్ర ద్వేషభావం, ఉద్దేశ్యం
Anise tree సోపు చెట్టు
Ankle చీలమండ
Anklet కడియం, అందెలు
Annexation చేర్చుకోవడం, కలుపుకోవడం
Anno domini (AD) క్రీస్తుశకం
Anorexia ఆకలి లేకపోవడం
Annual profit వార్షికలాభం
Antagonism వైరుధ్యాలు
Antagonistic classes వర్గవైరుధ్యాలు, వైరుధ్య వర్గాలు
Antagonistic contradictions శత్రు వైరుధ్యాలు
Antarctic దక్షిణధ్రువం
Ante diluvian attitude ప్రాచీన ధోరణి
Ante meridian (AM) ఉదయం
Ante natal ప్రసవానికి ముందు
Antecedents పూర్వాపరాలు
Anterior ముందుభాగాలు
Anthracnose మచ్చతెగులు
Anthropology మనుష్య అధ్యయన శాస్త్రం
Anti party వైరం, శత్రుత్వాలు
Anti-aircraft guns విమాన విధ్వంసక శతఘ్నులు
Anti-ballistic missile systems రాకెట్ ఆయుధ విధ్వంసక వ్యవస్థ
Anti-dote విరుగుడు
Anti-dumping act ఒక దేశం తన ఉత్పత్తులతో మరోదేశపు మార్కెట్లను ముంచెత్తకుండా నిరోధించే చట్టం
Anti-imperialist orientation సామ్రాజ్య వ్యతిరేక లక్ష్యం
Anti-social సంఘ వ్యతిరేక
Anti body శరీరంలో ఉత్పత్తి అయ్యే రక్షణ పదార్థాలు (ప్రొటీన్లు)
Antilope జింక
Antipyretic జ్వర నివారిణి, జ్వరం తగ్గించే మందు
Antiques ప్రాచీన కళాఖండాలు, ప్రాచీన వస్తువులు
Antiseptic విష క్రిమి నాశని
Anvil తయారీలో, సన్నాహంలో
Any part thereof దానిభాగం ఏదైనా
Aorta బృహద్ధమని
Apartheid జాతి వెలివిధానం
Apathy నిర్లిప్తం
Aphids పేను, పీడ
Aphorism సూక్తి, నీతివచనం
Aphrodisiac కామప్రేరక, సెక్సును ప్రేరేపించే
Apiarist తేనె పెంపకందారు
Aplomb ఉద్వేగపూరితంగా,నైపుణ్యంతో
Apocryphal యదార్థంకాని, కృత్రిమ, పోలివుండటం
Apogee పరాకాష్ఠ, సుదూర ప్రాంతం, భూకక్ష్యా మార్గం
Apolitical రాజకీయాలకు దూరంగా
Apologists వకాల్తాదారులు, సమర్థకులు
Apostasy త్యాగం చేయడం, త్యజించడం, ఫిరాయించడం
Apotheosis దైవప్రేరితమైన
Appalate court అప్పీలు కోర్టు, అప్పీలు స్వీకరించే కోర్టు
Appaling స్పష్టంగా
Apparel దుస్తులు
Appear in person స్వయంగా హాజరుకావడం
Appease సంతృప్తిపరచు, ఉపశమింపజేయు
Appellant అప్పీలుదారు
Appellation పేరు, బిరుదు
Appetite ఆకలి, అన్నహితవు
Apple pie order తీర్చిదిద్దడం, పకడ్బందీ ఏర్పాట్లు
Apple to discord వివాదస్పద అంశాలు
Applied science అనువర్తిత విజ్ఞానశాస్త్రం
Appraise విలువ అంచనా వేయడం
Appreciate మెచ్చుకొనడం
Apprise తెలియజేయడం

Approbate and reprobate అంగీకరించు, తిరస్కరించు
Approval ఆమోదం
Approver వాస్తవం చెప్పడానికి సిద్ధపడిన నేరస్థుడు, ప్రభుత్వసాక్షి
Approximate appraisal ఉజ్జాయింపు అంచనా
Apriori సంఘటన పూర్వాపరాలు
Aquarius కుంభరాశి
Aquatic జలచర
Arbitrage ఒక మార్కెట్టులోని సెక్యూరిటీలను కొని మరొక మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించడం
Arbitral tribunal మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్
Arbitration మధ్యవర్తిత్వం
Arbitrator మధ్యవర్తి
Arboculture వృక్షసంవర్ధనం
Arboriculture చెట్లు, కూరగాయల పెంపకం
Arcane గుప్త, రహస్య
Archealogy పురావస్తుశాస్త్రం
Archery విలువిద్య
Archipelago చిన్నదీవుల సమూహం
Archistoic era ప్రథమ జీవదశ
Architectural ensemble వాస్తుశిల్ప కళాఖండాలు
Architectural expressions వాస్తుశిల్ప వ్యక్తీకరణలు
Architectural monuments వాస్తుశిల్ప నిర్మాణాలు
Arctic zone ఉత్తర ధ్రువం
Ardent adherence నిక్కచ్చిగా కట్టుబడి వుండడం
Ardous కష్టభరితమైన
Areecanut వక్క, పోక
Argus eyed అసూయతో చూడడం
Aries మేషరాశి
Arithmetic అంకగణిత శాస్త్రం
Arithmetic mean అంక మాధ్యమము
Arm-pit చంక
Armchair politician పడకకుర్చీ రాజకీయవేత్త, పట్టికబుర్లు చెప్పే రాజకీయవేత్త
Armed uprising సాయుధ తిరుగుబాటు
Armour కవచం
Arms race ఆయుధ పోటీ
Armstic యుద్ధవిరమణ సంధి
Army worm పచ్చపురుగు
Aromatic సుగంధ పరిమళాలు
Arraignment నిందారోపణ
Arrant పూర్తిగా
Arrears బకాయిలు
Arrogating లేనివి వున్నట్లుగా ఆపాదించుకోవటం
Arsenic పాషాణం
Arson దహనకాండ
Artery ధమని
Arthritis కీళ్లవాపు
Arthropoda ఎముకలు
Artifacts ప్రాచీన వస్తువులు
Artificial insemination కృత్రిమ గర్భోత్పత్తి
Artisans చేతివృత్తిదారులు
Artist కళాకారుడు
Artiste నటుడు
Artistic కళాత్మక
Artistic ability కళాత్మక శక్తిసామర్థ్యం
Artistic imagery కళాత్మక భావచిత్రాలు
As a matter of fact నిజానికి
As a rule విధిగా
As it were అలాగా అన్నట్టు
As one whole ఏకాండముగా, మొత్తముగా
As soon as possible సాధ్యమయినంత త్వరలో
As such అందుచేత, అలా ఉండడంచేత
Asafoetida ఇంగువ
Ascending order ఆరోహణక్రమం
Ascent ఆరోహణ
Ashkenazi జర్మనీ తూర్పు యూరప్ యూదులు
Asking price విక్రయ ధర
Asp కట్లపాము
Asperity కఠినవైఖరి
Aspersion దుష్ప్రచారం
Aspirations ఆకాంక్షలు, ఆశయాలు
Assembly adjourned sine die అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడడం
Assent అంగీకారం
Asseverate స్పష్టంగా, చిత్తశుద్ధితో ప్రకటించడం
Assert కచ్చితంగా చెప్పడం, నొక్కిచెప్పడం

Assets and liabilities ఆస్తులు, అప్పులు
Assiduously పట్టుదలతో
Associate member సహసభ్యుడు
Association సంస్థ, సంఘం
Asthama ఉబ్బసం
Astronaut రోదసీ యాత్రికుడు
Astronomical figures లెక్కపెట్టలేని అంకెలు
Astronomy ఖగోళ శాస్త్రం
Astrophysics ఖగోళ భౌతికశాస్త్రం
Astute నిశితమైన, తెలివితేటలుగల
Asylum ఆశ్రయం
At daggers drawn కయ్యానికి కాలుదువ్వడం
At logger heads శత్రువైఖరి
At one's wits; end ఏమీ పాలుపోకపోవడం, ఏమి చేయాలో తోచకపోవడం
At par అదే విలువతో, అదే రేటుకు
At stake ముప్పు, ప్రమాదం
At the helm of ఉన్నత స్థానంలో, సారథ్యం వహిస్తూ
At times తరచుగా, అప్పుడప్పుడు
Atelier స్టూడియో
Atheist నాస్తికుడు
Atlas ప్రపంచపటం
Atmospheric pressure వాతావరణ పీడనం
Atom పరమాణువు
Atonement ప్రాయశ్చిత్తం
Attritions క్షీణించిపోవడం
Atrocities అత్యాచారాలు, దమనకాండ
Attachment జప్తు
Attachment order జప్తు ఆదేశం
Attentuate బలహీనపడడం, పరిమాణం తగ్గడం
Atypical అస్తవ్యస్తమైన
Au revoir వీడ్కోలు, సయొనారా, ఫిర్‌మిలేంగే
Auction వేలం
Auctioner వేలంవేసే వ్యక్తి
Audacity ధైర్యం, సాహసం, సిగ్గుమాలినతనం
Audimeter ధ్వనుల్లోని వ్యత్యాసాన్ని కొలిచే సాధనం
Aunt అత్త, పినతల్లి, మేనత్త
Aurora australis దక్షిణధ్రువ ప్రాంతంలో
Austerity measures పొదుపు చర్యలు
Autocracy రాచరిక వ్యవస్థ
Automatic dependence దానంతటదే ఆధారపడడం
Automation స్వయంచాలిత
Automation of products on process ఉత్పాదకతక్రమాల స్వయంచలనీకరణ
Autopsy శవపరీక్ష
Autumn ఆకురాలు కాలం
Avalanche హిమపాతం
Aver స్పష్టంగా, విస్పష్టంగా ప్రకటించడం
Average cost సగటు వ్యయం
Average yield సగటు దిగుబడి
Averse వ్యతిరేకం, అయిష్టత, విముఖత
Avocation వ్యాపకం
Award అవార్డు, తీర్పు, బిరుదు
Axe గొడ్డలి, వేటు
Axes to grind స్వార్థప్రయోజనాల కోసం
Axiomatic స్పష్టమైన, రుజువు అవసరం లేని

B

Back biter చాడీకోరు
Back in harness తిరిగి పనిలో చేరడం
Back lash ప్రతీకార దాడులు, హింస తిరిగి ప్రజ్వరిల్లడం
Back log శేషం
Back-out-of వెనక్కు తగ్గడం, చెప్పింది చేయక పోవడం
Back strack చెప్పింది చేయక పోవడం, వాగ్దాన భంగం
Back drop నేపథ్యం
Back hander లంచం
Backstair influence రహస్య పలుకుబడి
Backup తోడ్పాటు, చేయూత, సహాయం
Backwardation కొనుగోలుదారునికి షేర్లపంపిణీని వాయిదా వేసినందుకు విక్రేత చెల్లించే పెనాల్టీ
Backwater ఉప్పుటేరు
Bacterial Blight ఆకు ఎండు తెగులు
Bactericide బాక్టీరియా క్రిమి సంహారిణి

Bacteriology బ్యాక్టీరియా అధ్యయనం
Bacterological warfare సూక్ష్మక్రిమి యుద్ధం
Bactriological weapons విషక్రిమి ఆయుధాలు
Bad debt వసూలుకాని బాకీ
Badger ఏడిపించడం, ఆటలు పట్టించడం
Bailabie offence జామీను ఇవ్వదగిన నేరం
Bailiff అమీను (కోర్టు)
Baking soda సోడియం హైడ్రోజన్ కార్బోనేట్ (వంటసోడా ఉప్పు)
Balance of fear భయ సమతూకం
Balance of forces బలాబలాల సమతూకం
Balance of payments విదేశీ చెల్లింపుల సమతూకం, తారతమ్యం
Balanced diet సమతులిత ఆహారం, సంతులిత ఆహారం, సమీకృతాహారం
Back- breaking కఠినమైన, శ్రమతోకూడిన, నడుములు విరిగేటట్లు
Ball and socket joint బంతిగిన్నె కీలు
Ballistic missile ఉపరితలంనుంచి మరొక ఉపరి తలానికి ప్రయోగించే క్షిపణి
Balm నొప్పి నివారిణి
Bamboo tree వెదురుచెట్టు
Banal మామూలు, సర్వసాధారణమైన
Banana అరటిపండు
Banking ombudsman ఫిర్యాదులు దర్యాప్తు చేసే బ్యాంకు అధికారి
Bankruptsy దివాలా
Banyan tree మర్రిచెట్టు
Barbadoes leg బోదకాలు
Barbaric పాశవిక
Barditurates నిద్రమాత్రలు
Bare essence అంతస్సారం
Bargaining power బేరమాడే శక్తి
Bark బెరడు
Barn ధాన్యపు కొట్టు
Barren money వడ్డీలేని రుణం
Barren land బంజరుభూమి, ఊసరక్షేత్రం
Barter system వస్తుమార్పిడి పద్ధతి
Base period ఆధారకాలం
Base year ప్రాతిపదిక సంవత్సరం
Baseless allegation నిరాధారమైన ఆరోపణ
Basic concept మౌలిక భావన
Basic differences మౌలిక వ్యత్యాసాలు, మౌలిక విభేదాలు
Basic means మౌలిక సాధనాలు
Basic orientation మౌలిక గమ్యం
Basic question మౌలిక ప్రశ్న
Basket of currencies ఒకే యూనిట్ కింద పరిగణించే కరెన్సీల సముదాయంలో మరో కరెన్సీ విలువను అంచనా వేయడం
Bastion దుర్గం
Baudy house వ్యభిచార గృహం
BCG (Bacillus Calmette Guerin) క్షయ వ్యాధి టీకాలు
Beans చిక్కుడు
Bear సెక్యూరిటీల ధరలు పెరగకుండా చేసి లాభానికి అమ్ముకునే వ్యక్తి
Bear away గెల్చుకోవడం
Bear the brunt ప్రధాన తాకిడిని తట్టుకోవడం
Bear up సహనం వహించడం
Bear out ధ్రువీకరించడం, తేటతెల్లం కావడం
Bears sway పరిపాలించడం, ఆధిక్యత వహించడం
Beat around the bush డొంకతిరుగుడు
Beat guard బీటు చౌకీదారు
Beat the air నిరుపయోగమైన కృషి
Beatle కుమ్మరి పురుగు
Bed and breakfast deal పన్నుల సౌలభ్యం కోసం షేర్లుకొని మర్నాడే అమ్మే పద్ధతి
Bed bug నల్లి
Bed of a garden తోట మడి
Bed wetting నిద్రలో మూత్రం పోయడం
Bedlam గందరగోళం
Bedrock మూలస్తంభం, పట్టుకొమ్మ
Beg to state మనవి చేసుకొను
Begin with (to) మొదటి విషయం
Beguile ఆకట్టుకొను, మోసగించు, కాలక్షేపం చేయు
Behests ఆదేశాలు
Behind the bars జైల్లో, కారాగారంలో
Belching ఎక్కిళ్ళు, త్రేన్పులు
Beleaguared ముట్టడికి లోనుకావడం
Believers మతావలంబకులు

Belittle తక్కువచేసిచూపడం, హీనపరచడం, చిన్న బుచ్చడం
Belligerent యుద్ధంలో పాల్గొన్న, కయ్యానికి కాలు దువ్వే
Bellows కొలిమి తిత్తి
Belony చెత్త, వ్యర్థం
Below poverty line దారిద్ర్యరేఖకు దిగువగా
Bench న్యాయపీఠం, బల్ల
Benefit of doubt నేరం రుజువుకాక నేరస్తుడిని వదలివేయడం
Benevolent mutuality సుహృద్భావయుత పరస్పరత
Bengal gram సెనగలు
Benagn tumor అపాయంలేని కణితి
Benumbed తిమ్మిరెక్కుట
Benzoin సాంబ్రాణి
Bequeath సంక్రమించిన, వారసత్వం
Berate గట్టిగా తిట్టడం
Beri beri నంజువ్యాధి, బి విటమిన్ లోపం
Bertillon system శరీరాకృతిని లేక అవయవాల వివరాలననుసరించి నేరస్థుని గుర్తించడం
Beset వేధించడం, చుట్టుముట్టడం, కష్టాలు
Besied పక్కన
Besides అదనంగా
Bespoke సూచన, తెలియజేయడం
Best approach అత్యుత్తమ వైఖరి
Best minds అత్యుత్తమ మేధావులు
Best people విజ్ఞులు, ఉత్తములు
Bestial క్రూర, పాశవిక
Bestow a title బిరుదు ప్రదానం
Bete noire అయిష్టమైన, నచ్చని
Betary one's own ignorance తన తెలివి తక్కువతనాన్ని బయటపెట్టుకోవడం
Better economic performance ఆర్థిక రంగంలో మరింత మేలైన కృషి
Between you me and the door post చాలా రహస్యంగా ఉంచడం
Bewilder కంగారుపడడం, విస్మయంచెందడం
Beyond doubt సందేహాతీతమైన
Beyond reach అందుబాటులోలేని
Beyond territorial water ప్రాదేశిక జలాలకు అవల
Bias పాక్షికత, పక్షపాతం
Bicameral ఉభయసభలు
Bicameralism ఉభయసభాపద్ధతి
Bidder వేలంపాటదారు
Bide one's time సహనంతో ఎదురుచూడడం
Biennial election ద్వైవార్షిక ఎన్నికలు
Bifurcation రెండుగా విభజించడం
Big bonanza అధికసంపద, అదృష్టం, మహాభాగ్యం
'Big bull' స్టాకు ఎక్స్ఛేంజిలో అధిక ధరలకు అమ్మే ఉద్దేశంతో పెద్ద ఎత్తున సెక్యూరిటీలు కొనే వ్యక్తి
Big gun బడా రాజకీయ లేదా వాణిజ్యవేత్త, పలుకుబడి, అధికారంగల వ్యక్తి
Big leap పెద్దగంతు, మహోల్లంఘన
Big stic policy క్రూరసైత్తన విధానం
Big-bang theory మహా విస్ఫోటక సిద్ధాంతం
Bigboard న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజి
Bigot మతోన్మాదం
Bigotmy మత దురభిమానం
Bilateral ద్విపక్ష
Bile duct పైత్యరస నాళం
Bilingual policy ఉభయభాషా విధానం
Bill of exchange బ్యాంకు హుండీలు, వినిమయ పత్రం
Billingsgate అసభ్యంగా తిట్టడం
Bimonthly రెండునెలలకోసారి, ద్వైమాస
Bio chemistry జీవరసాయన శాస్త్రం
Biological factors జీవశాస్త్ర సంబంధమైన అంశాలు
Biology జీవశాస్త్రం
Biometry గణిత, గణాంక పద్ధతులద్వారా జీవశాస్త్ర అధ్యయనం
Biophysics భౌతిక శాస్త్రంద్వారా జీవశాస్త్ర అధ్యయనం
Biopsy రోగ నిర్ధారణకు శరీరంలోని కొంతభాగాన్ని పరీక్షించడం
Biosphere జీవమండలం
Bipartisan ఉభయపక్ష, రెండు పక్షాలకు చెందిన
Birds of a feather ఒకేరకమైన
Birds' eye view విహంగదృష్టి
Birth marks పుట్టుమచ్చలు

Bitter pill చేదుమాత్ర, ఆశించని చెడు పరిమాణం
Bitter gourd కాకర
Bizzare నమ్మశక్యంగాని, విచిత్రమైన
Black death ప్లేగు వ్యాధి
Black gram మినప్పప్పు
Black hairy caterpillar నల్లగొంగళి పురుగు
Black list బ్లాక్‌లిస్టు, నిందార్హుల జాబితా
Black pepper మిరియాలు
Black rust నల్ల కుంకుమ తెగులు
Black shank కొండ ముళ్లు రోగం
Black hole కృష్ణబిలం
Blackleg సమ్మెలో సైతం పనిచేసే కార్మికుడు
Blacksmith కమ్మరి
Black snut కాటుకతెగులు
Bladder మూత్రకోశం
Blain blister బొబ్బ, చీముపొక్కు
Bland diet సాత్వికాహారం
Blashphemy దైవదూషణ
Blazing lies పచ్చి అబద్ధాలు, దగా
Blazing a trial పథ నిర్దేశన
Bleaching powder చలువచేసే పొడి
Bleak నిరాశాజనకమైన
Blighted నశించడం, వడలిపోవడం, ధ్వంసం కావడం
Blind ally నిరాశావహం, ప్రతిష్టంభన, మూసుకు పోయిన దోవ
Blister beetle గుర్రపుమూతి పురుగు
Blithe ఉల్లాసం
Blizzard తీవ్రమైన మంచుతుఫాను
Bloated ఉబ్బిన
Bloated rice మరమరాలు
Blockhead చవట, అసమర్థుడు
Bloodless coup రక్తపాతరహిత తిరుగుబాటు
Blood feud జ్ఞాతివైరం
Blood pressure రక్తపుపోటు
Blood rerlationship రక్తసంబంధం
Bloodless revolution రక్తపాతరహిత విప్లవం
Blot out చెరిపివేయడం
Blow down పడదోయడం, పడిపోవడం
Blow one's own trumpet సొంతడబ్బా కొట్టుకోవడం, స్వోత్కర్ష
Blow out ఆర్పివేయడం
Blow the whistle చరమగీతం పాడడం, స్వస్తి చెప్పడం
Blowing hot and cold కోపతాపాలు
Blue beetle నీలబిళ్ల పురుగు
Blue chip అత్యంత శ్రేష్టమైన పారిశ్రామిక సెక్యూరిటీ, మంచి కంపెనీకి చెందిన రిస్కు లేని స్టాక్
Blue eyed boy అభిమాన పాత్రుడు
Blue moon అరుదైన, నూటికి కోటికి
Blurb అధికవర్ణన
Blurred vision అస్పష్టంగా, అలుక్కుపోయినట్లు కనబడడం
Boa కొండచిలువ
Boar మగపంది
Board of trustees ధర్మకర్తల సమితి
Bode ముందుగా ఊహించడం
Bodies సంస్థలు
Body politic రాజ్యం, సమష్టి పౌరవ్యవస్థ
Bog down జాప్యం, ప్రగతిలేకపోవడం
Boggling వేధించే
Bogus document బూటకపు పత్రం
Boiled rice ఉప్పుడు బియ్యం
Boistrous అల్లరి, చిలిపి, గందరగోళం, హడావుడి
Bold steps గట్టిచర్యలు, సాహసోపేతమైన చర్యలు
Bolster మద్దతు పెంపొందించడం
Bolt from the blue అశనిపాతం, అనూహ్య సంఘటన
Bombastic language శబ్దాడంబర భాష
Bonafide నిజమైన, అసలైన, యదార్థమైన
Bonanza గొప్ప సంపద, చాలా లాభసాటి వ్యాపారం
Bonded labour వెట్టిచాకిరీ
Bone of contention వివాదస్పద అంశం
Bonum valans యజమానిలేని ఆస్తి
Bony fish ఎముక చేపలు
Book adjustment ఖాతా సర్దుబాటు
Book value దాఖలా అయిన ఆస్తి విలువ
Boom హఠాత్ సమృద్ధి
Boom period సమృద్ధికాలం, అమిత లాభాల కాలం
Boomerang ఎదురుతిరగడం

Bootlegging దొంగసారా అక్రమ రవాణా
Border conflict సరిహద్దు ఘర్షణ
Borse జర్మన్ స్టాక్ ఎక్స్ఛేంజి
Borstal school బాలనేరస్థుల పాఠశాలమితి
Bottlegourd ఆనపకాయ
Bottlenecks అవరోధాలు, అడ్డంకులు
Bottom line అభిమతం, కీలకమైన అంశాలు, అంతిమలాభం
Bottom price అట్టడుగు ధర
Boundary mark సరిహద్దు గుర్తు
Bounden duty విద్యుక్త ధర్మం
Bourgeois law బూర్జువా న్యాయశాస్త్రం
Bourgeois nationalism బూర్జువా జాతీయ వాదం
Bourses స్టాక్ ఎక్స్ఛేంజీలు (యూరప్)
Bycott బహిష్కరణ, బహిష్కరించు
Bradycardin గుండె చాలా నెమ్మదిగా కొట్టుకోవడం
Braggadocio ఊరికే పట్టిగొప్పలు చెప్పుకోవడం
Brain child రూపొందించిన పథకం
Brain concussion దెబ్బమూలంగా మెదడు అదరడం
Brain drain మేధావుల వలస
Branch శాఖ
Brass smith కంచరి
Bravdo ధైర్యం వటించడం
Brawl కొట్లాడటం
Barzan age ద్వాపరయుగం
Braze రెండు లోహాలను అతకడం
Brazen Brigandage బాహాటమైన బందిపోటు చర్యలు
Breach of contract ఒరారునామా ఉల్లంఘన, కాంట్రాక్టు ఉల్లంఘన
Breach of law శాసన అతిక్రమణ, శాసన ఉల్లంఘన
Breach of privilege ప్రత్యేకహక్కుల భంగం
Breadth of vision విశాల దృక్పథం
Breadwinner సంపాదనాపరుడు
Break down విఫలం కావడం, కృంగిపోవడం
Break in, into చొరబడటం
Break off రద్దుకావడం, తెగతెంపులు
Break out పారిపోవడం, వ్యాపించడం, ప్రబలడం, సంభవించడం
Break up ముక్కచెక్కలు కావడం, ముగింపు
Breakneck speed విపరీతమైన వేగం
Breakthrough ముందడుగు
Brettonwoods agreement అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు కరెన్సీల మారకం రేటుకి సంబంధించిన 1944 సం॥పు ఒప్పందం
Brevity క్లుప్తత
Brew మద్యం, మద్యం తయారీ
Bribery లంచగొండితనం
Bricks and mortar కంపెనీ తాలూకు సిఫారుసులు (దాని భవనాలు)
Bride పెళ్లికుమార్తె, వధువు
Bridegroom పెళ్ళికుమారుడు, వరుడు
Bridge finance తాత్కాలిక అవసరాలను తీర్చే రుణాలు
Bridge head సేతుదుర్గం
Bridge of understanding అవగాహనా వారధి
Bring about సంభవింపజేయడం
Bring fourth దారితీయడం
Bring in ఆర్జించిపెట్టడం, సంపాదించిపెట్టడం
Bring out వెల్లడించడం, బైటపెట్టడం, ప్రచురించడం
Bring round ఎదుటివ్యక్తి అభిప్రాయాన్ని మార్చగలగడం
Bring up పెంచి పెద్దచేయడం
Brinjal వంకాయ
Brink of war యుద్ధకూపం అంచున
Broad participation విస్తృత భాగస్వామ్యం
Broad political outlook విశాల రాజకీయ దృక్పథం
Broad public విస్తృత ప్రజానీకం
Green revolution హరిత విప్లవం, పైరుపచ్చ విప్లవం

Green snake పసిరికపాము
Grey mildew బూడిద తెగులు
Grief stricken శోకతప్త, విచారగ్రస్త
Grivious injuries తీవ్రగాయాలు
Grill ప్రశ్నలవర్షం కురిపించడం
Grisly దారుణమైన, భయంకరమైన
Grizzly బూడిదరంగు, ఎలుగుబంటు
Gross domestic product స్థూల దేశీయోత్పత్తి
Gross national product స్థూల జాతీయోత్పత్తి
Grosshoper మిడత
Grotesque గగుర్పొడిచే, వింత, విచిత్ర
Ground nut oil వేరుశెనగనూనె
Ground water భూగర్భజలాలు
Groups సమూహాలు, సముదాయాలు, బృందాలు
Grovel ఎదుటివాడి కాళ్ళు పట్టుకోవడం, ప్రాధేయ పడడం
Grow more food ఆహారం అధికోత్పత్తి చేయండి
Growth equilibrium పెరుగుదల సమతౌల్యం
Growth oriented budget ప్రగతి నిర్దేశక బడ్జెట్, అభివృద్ధిలక్ష్యంగల బడ్జెట్
Gruelling కఠిన, తీక్షణ
Gruesome ఒళ్ళు గగుర్పొడిచే, దారుణమైన
Guardian of peace శాంతి సంరక్షకుడు
Guava fruit జామకాయ
Gubernatorial గవర్నర్
Guidance మార్గదర్శకత్వం
Guide to action కార్యాచరణకు కరదీపిక
Guiding force చోదకశక్తి, మార్గదర్శకశక్తి
Guiding role నాయక పాత్ర, మార్గదర్శకపాత్ర
Guillotine పదవినుండి తొలగించడం, వివిధ భాగాలుగా విభజించిన బిల్లుపై చర్చ ముగిస్తూ తీర్మానం ప్రవేశపెట్టడం
Gum జిగురు, దంతాల చిగురు
Gum moll నేరస్థుని ఉంపుడుగత్తె
Gunboat diplomacy గన్‌బోట్ దౌత్యనీతి
Gusto అభిరుచి, ఉత్సాహపూరితంగా
Guzzled తెగతాగడం, బాగా తాగడం
Gynaecology గర్భకోశవ్యాధుల శాస్త్రం

H

Habeas corpus కోర్టులో ప్రవేశపెట్టవలసిందిగా కోరడం, కోర్టు ఇచ్చే ఆదేశం
Habitual offender నేరాలకు అలవాటు పడిన వాడు, నిత్య నేరస్థుడు
Haemorrhage రక్తస్రావం
Hagiography చర్చికి సంబంధించిన సాహిత్యం
Hail insurence వడగండ్ల బీమా
Hail stones వడగండ్లు
Hair breadth escape వెంట్రుక వాసిలో తప్పించుకోవడం
Hair splitting రోమాంచిత
Hairy caterpillar గొంగళిపురుగు
Hale and healthy సంపూర్ణ ఆరోగ్యంతో
Half-life అర్ధాయుష్షు
Half-mast (flag) పతాకాన్ని అవనతం చేయడం
Hallmark ప్రతీక, ప్రామాణిక చిహ్నం
Hallucination భ్రమ, చిత్తభ్రమ
Halo కాంతివలయం
Ham-handed manner మొరటుగా
Hamlet శివారుగ్రామం
Hamper అవరోధం, వెదురుబుట్ట
Hamstrings తొడవెనుక కండర స్నాయువులు
Hand down సంక్రమించు
Hand in hand చేయి చేయి కలిపి
Hand over అందజేయు
Hand over fist సమృద్ధిగా లభించడం
Hand-in-glove ఒకరికి వత్తాసుగా వ్యవహరించడం, సన్నిహిత సహచరులు, గూడుపుఠాణీ
Handed down అందజేయడం
Handloom industry చేనేత పరిశ్రమ
Hang around తచ్చాడటం
Hang back తటపటాయించడం
Hang fire ఏమీ తేలకుండా, పెండింగ్‌లో ఉండడం, అనిశ్చితం, అగమ్యగోచరం
Haphazard అడ్డదిడ్డంగా, ఒక పద్ధతి లేకుండా
Happy-go-lucky చీకూచింతా లేకుండా
Hara-kiri ఆత్మహత్య (జపాన్ తరహా)
Harass వేధించడం, బాధపెట్టడం

Harbinger of peace శాంతిదూత
Harbour a criminal నేరస్తుడికి ఆశ్రయం ఇవ్వడం
Hard and fast rules నిర్దిష్టమైన నిబంధనలు
Hard breathing నిట్టూర్పు
Hard currency సులభంగా లభ్యంకాని సంపన్న దేశాల కరెన్సీ
Hard drugs వ్యసనానికి దారితీసే మాదక ద్రవ్యాలు
Hard earned money కష్టపడి సంపాదించిన డబ్బు, చెమటోడ్చి సంపాదించిన డబ్బు
Hard headed కరడు కట్టిన
Hard intelligence తిరుగులేని సాక్ష్యాధారాలు, సమాచారం
Hard labour కఠినశ్రమ, కఠిన కారాగారవాస శిక్ష
Hard nut to crack కొరుకుడుపడని, క్లిష్టమైన, జటిలమైన, కొరకరానికొయ్య
Hard of hearing చెముడు
Hardened Criminal రాటుదేలిన నేరస్తుడు
Hardliners పిడివాదులు, పట్టువిడుపులేని సిద్ధాం తవేత్తలు
Hardware కంప్యూటర్, కంప్యూటర్‌లో భాగాలు
Harem అంతఃపురం, రాణివాసం
Harlot వ్యభిచారిణి
Harmony of emotional thinking సంవేద నాత్మక చింతనాక్రమం
Harp on అదే మళ్ళీ చెప్పడం
Harp on the same thing చెప్పిందే చెప్పడం
Harridan నిత్యం తిట్టిపోసే ముసలమ్మ
Harum-scarum నిర్లక్ష్యం, పొగరుబోతు వైఖరి
Harvest పంట
Harvest prices కళ్ళంమీద ధరలు, మార్పిడి సమయంలో ధరలు
Harvesting machines నూర్పిడి యంత్రాలు
Haughty పొగరు, అహంభావం, కోపిష్టి
Hausen's disease కుష్ఠువ్యాధి
Have a hand in భాగస్వామ్యం
Hawks యుద్ధోన్మాదులు
Hay గడ్డి
Hazz హజ్ (మక్కాయాత్ర)
Hazzi మక్కా సందర్శించిన ముస్లిం
Head of the government ప్రభుత్వాధినేత
Head of the state రాజ్యాధినేత
Head smut వెన్నుకాటుక తెగులు
Hearsay evidence విన్నదానిని సాక్ష్యంగా చెప్పడం
Heart and soul పూర్తిదీక్షతో, మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా
Heart attack గుండెపోటు
Heart burning అసూయ, అసంతృప్తి
Heart disease గుండెజబ్బు
Heart of hearts హృదయాంతరాళంలో
Heart palpitation గుండెదడ
Hearth కుటుంబజీవనం, ఆవాసం/పొయ్యి
Heat-storke వడదెబ్బ
Heave a sigh of relief ఊరట చెందడం
Heavily congested కిక్కిరిసిన
Heavy industries భారీ పరిశ్రమలు
Heavy investment sector భారీ పెట్టుబడి రంగం
Hedgehog ముళ్ళపంది
Hegemonism పెత్తందారీ విధానం
Heinous crime అమానుషమైన నేరం, నికృష్టమైన
Heir apparent వారసుడు
Heliophobia సూర్యకాంతిని చూసి భయపడడం
Heliotherapy సౌర చికిత్స
Helm of affairs ఉన్నతస్థానం, ఉన్నతబాధ్యతా యుత స్థానం
Helter skelter కకావికలు కావడం, అటూ ఇటూ పరుగులు పెట్టడం, చిందరవందరగా
Hem in చుట్టుముట్టడం
Hence forth ఇప్పటినుండి, ఇకపైన
Henchman తొత్తులు
Hepatitis కాలేయపు వ్యాధి, లివర్‌వాపు వ్యాధి
Herbarium ఔషధీవనం
Herculean task బృహత్తర కర్తవ్యం, కష్టతరమైన కర్తవ్యం
Here in before ఇంతకుముందు
Here in after ఇకనుండి
Heritage వారసత్వం
Hermit ఋషి

Hero worship వ్యక్తి ఆరాధన, ఆకాశానికి ఎత్తేయడం

Heterogeneous విజాతీయమైన, బహుజాతీయమైన

Hiccough ఎక్కిళ్ళు

Hidden inflation గుప్త ద్రవ్యోల్బణం

High contracting parties ఒప్పందం చేసుకున్న గౌరవనీయ పక్షాలు

High flyer ఎక్కువ విలువ పెరిగే స్టాక్‌లు (స్టాక్ ఎక్ఛేంజి)

High handed దురుసు, పొగరుబోతు, అధికార దర్పం

High handedness దురుసు వైఖరి, దురుసు ప్రవర్తన

High power commitee ఉన్నతస్థాయి సంఘం

High priority sectors అత్యంత ప్రాధాన్యతా రంగాలు

High standard of culture అత్యున్నత సాంస్కృతిక ప్రమాణం

High time ఆసన్నమైన తరుణం

High yielding varieties అధిక దిగుబడి విచ్చే వంగడాలు

Higher production efficiency అధికతర ఉత్పత్తి సామర్థ్యం

Higher reason ఉన్నతహేతువు, పెద్ద కారణం

Higher ups ఉన్నతాధికారులు

Highest organ of the state power అత్యున్నత రాజ్యాధికార సంస్థ

Highest stage అత్యున్నతదశ

Highjacking దారిమళ్ళించడం

Highlight విశేషంగా పేర్కొనడం, విశేషాంశం

Highly assess ఎంతో ఎక్కువ అంచనా వేయడం

Highly developed sector బాగా అభివృద్ధి చెందిన రంగం

Highly indicative అత్యంత సూచనప్రాయమైన

Highly organisational capacity అత్యున్నత సంఘటనాశక్తి

Highly organised character అత్యున్నతస్థాయి వ్యవస్థీకరణ

Highly placed sources అభిజ్ఞవర్గాలు

Highly symbolic అత్యంత సూచనప్రాయమైన, చిహ్నప్రాయమైన

Highway రహదారి

Highway robbery దారిదోపిడీ

Hike పెరుగుదల

Hilarious ఉల్లాసభరితమైన

Hindu succession act హిందూ వారసత్వ చట్టం

Hindu undivided family హిందూ అవిభాజ్య కుటుంబం, అవిభక్త కుటుంబం

Hinge on ఆధారపడి ఉండడం

Hinterlands వెనుక భూములు, పట్టణాలకు దూరంగా

Hippocrates గ్రీక్ వైద్యుడు, వైద్య పితామహుడు

Hire-purchase system వాయిదా పద్ధతిలో కొనుగోలు, అరువు కొనుగోలు పద్ధతి

Hirelings గులాములు, చెంచాగిరి

Hispa తాటాకు తెగులు

Histology టిష్యూల అధ్యయనశాస్త్రం

Historic చరిత్రాత్మక

Historic entity చరిత్రాత్మక అస్తిత్వం

Historic landmark చరిత్రాత్మక ఘట్టం

Historic mission చరిత్రాత్మక కర్తవ్యం

Historic prevision చారిత్రకపరమైన ముందు చూపు

Historic sites చరిత్రాత్మకమైన స్థలాలు

Historical చారిత్రక

Historical ensemble చారిత్రక నిర్మాణాలు

Historical epoch చారిత్రక యుగం

Historical events చారిత్రక ఘటనలు

Historical forms of community సమాజపు చారిత్రక రూపాలు

Historical frontier చారిత్రక దిఙ్మండలం

Historical materialism చారిత్రక భౌతికవాదం

Historical necessity చారిత్రక అవసరం

Historical transient character చారిత్రకంగా తాత్కాలికమైన స్వభావం

Historical marking చరిత్ర(ను) సృష్టిస్తున్న

Hit below the belt నీచ నిందారోపణ, అప్రస్తుత ఆరోపణలు

Hit upon కనిపెట్టడం

Hitch - hike వాహనాల్లో ఫ్రీ లిఫ్ట్

Hitman కిరాయి హంతకుడు
Hoarding of goods సరకుల అక్రమనిల్వ, దొంగనిల్వ
Hoary past ప్రాచీన కాలం
Hoax ఉత్తుత్తి, బెదిరింపు
Hobbies వ్యాపకాలు, అభిరుచులు
Hobby groups అభిమాన విషయాలకు అంకిత మైన బృందాలు
Hobnob పూసుకు తిరగడం
Hodge podge కలగాపులగం
Hold back వేచివుండడం, జాప్యం, అట్టేపెట్టడం
Hold down నియంత్రించడం
Hold good వర్తించడం
Hold off దూరంగా ఉంచడం
Hold on వేచి ఉండడం, పట్టుకోవడం
Hold out ప్రతిఘటించడం, రహస్యంగా ఉంచడం
Hold over వాయిదా పడడం
Hold the reins పగ్గాలు చేతిలోకి తీసుకోవడం, పూర్తి అజమాయిషీ చేయడం
Hold to ransom బ్లాక్ మెయిల్ చేయడం, బెదిరించడం
Hold up ఆలస్యం, బలవంతంగా నిలిపివేయడం, దోచుకోవడం
Holocaust సామూహిక వినాశం, మారణహోమం
Holograph లిఖితపూర్వకమైన పత్రం
Holy service దైవప్రార్థనల నిర్వహణ
Holybasil తులసిచెట్టు
Homicide హత్య చేయడం (ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా)
Homogeneity ఏకరూపత, సజాతీయత
Homosapians మానవులు
Honest నిజాయితీ
Honoris causa గౌరవసూచకంగా
Honororium గౌరవవేతనం
Honourable work గౌరవప్రదమైన పని
Hoofs డెక్కలు, గిట్టలు
Hook or Crook ఏదోవిధంగా
Hook worm మలిపురుగు
Hooping-cough కోరింతదగ్గు
Hordes మూకలు, దండు
Holi scripture పవిత్ర మతగ్రంథాలు
Horizon క్షితిజం
Horizontal axis క్షితిజాక్షం
Hormoniously సమరసపూరితంగా
Horned caterpillar దెయ్యపు గొంగళిపురుగు
Horns of dilemma క్లిష్టపరిస్థితి, కీలకపరిస్థితి, సందిగ్ధస్థితి
Horoscope జాతకచక్రం
Horrendous defeat ఘోరపరాజయం
Horse gram ఉలవలు
Horse trading స్వలాభంకోసం ఎదుటిపక్షంతో చేతులు కలపడం, అయారామ్ – గయారామ్ బేరాలు
Horticulture ఉద్యాన వనాల పెంపకం/తోటల
Hostage బందీ
Hostile and antogonistic class శత్రుత్వ, పరస్పర విరోధి వర్గాలు
Hostile trends శత్రు ధోరణులు
Hostilities శత్రుత్వాలు, పగ, విరోధం, వైరం
Hot beds of tension ఉద్రిక్తతా ఆలవాలాలు
Hot card దొంగిలించిన క్రెడిట్ కార్డు
Hot war ప్రత్యక్షయుద్ధము
House arrest గృహనిర్బంధం
House husband ఇంటిపట్టున ఉండే భర్త
House to house campaign ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయడం
House warming గృహప్రవేశం
Household articles గృహసంబంధ వస్తువులు గృహోపకరణాలు
Housing గృహనిర్మాణము, ఇంటిలో ఉంచు గృహవసతి
Housing conditions నివాసపరిస్థితులు
Hubbub గందరగోళం, హడావుడి, సందడి
Hue and cry గందరగోళం
Hullabaloo గందరగోళం, హడావుడి
Human activity మానవ కార్యకలాపాలు
Human capital మానవమేధస్సు, మేధో సామర్థ్యం
Human labour మానవ శ్రమ
Human mayhem నరమేధం
Human reason మానవ వివేచన
Human relations మానవ సంబంధాలు

Human resource మానవ వనరులు

Human rights మానవ హక్కులు

Human rights commission మానవ హక్కుల సంఘం, మానవహక్కుల విచారణ సంఘం

Human thought మానవ భావన, యోచన

Human welfare మానవ సంక్షేమం

Humanism మానవతా వాదం

Humanistic sensibility మానవతా దృష్టి

Humanities మానవీయశాస్త్రాలు, మానుష శాస్త్రాలు

Humiliation అవమానించు, చిన్నబుచ్చు

Hunch back గూని

Hush money నోరుమూయించడానికి ఇచ్చే లంచం

Hush up మాఫీచేయడం

Husk పొట్టు, ఊక, పొల్లు

Hyacinth పద్మరాగం

Hybernation నిద్రావస్థ, కదలకుండా మెదలకుండా వుండడం, గూడుకట్టుకుని ఉండటం

Hydel power projects జలవిద్యుత్ ప్రాజెక్టులు

Hydrodynamics చలనజలాల అధ్యయనం

Hydrography భౌగోళికజల అధ్యయనశాస్త్రం

Hydrology జలవిజ్ఞానశాస్త్రం

Hydrometallurgy సాగరగర్భంనుండి జలాల వెలికితీత

Hydrophobia రాబిస్ వ్యాధి

Hydroponics భూమిలోకాకుండా పౌష్టిక మిశ్రమాలలో మొక్కలపెంపకం, నీటిలో మొక్కల పెంపకం

Hyper employment శ్రామికుల కొరత

Hyper inflation మహా ద్రవ్యోల్బణం

Hypertension అధికరక్తపు పోటు

Hyperacidity జీర్ణాశయంలో ఆమ్ల ఉత్పత్తి

Hypercritical అతిగా తప్పులు వెదకడం

Hypochondria ఊహాజనిత వ్యాధులతో భయపడడం

Hypocritical బూటకపు, కపటమైన

Hypothecate తాకట్టు, తనఖా

Hypothetical పరికల్పనాత్మక, ఊహామాత్రమైన

Hysterctomy గర్భకోశం తొలగించడం

I

Ibid అందులోనే, అదేచోటు, అదే పుస్తకంలో

Icicle మంచుకడ్డీ

Iconoclast సంప్రదాయ విరుద్ధంగా, సంస్కరణవాది

Iconography శిల్ప అధ్యయనశాస్త్రం

Idealism ఆదర్శవాదం

Idealist ఆదర్శవాది

Idelogy సిద్ధాంతం

Identical views ఒకేవిధమైన అభిప్రాయాలు, ఏకాభిప్రాయంగల

Identify certain area of cooperation కొన్ని సహకారరంగాలను గుర్తించడం

Identity of views భావసారూప్యత

Identity card గుర్తింపుకార్డు

Ideological adversaries సైద్ధాంతిక శత్రువులు

Ideological commitment సైద్ధాంతిక నిబద్ధత

Ideological conviction సైద్ధాంతిక విశ్వాసం

Ideological crusade సైద్ధాంతిక పోరాటం, సైద్ధాంతికయుద్ధం

Ideological indoctrination సైద్ధాంతిక దుర్బోధ, దుష్ప్రచారం

Ideological struggle సైద్ధాంతిక పోరాటం, సంఘర్షణ

Ideological superstructure సైద్ధాంతిక ఉపరి నిర్మాణం

Idiosyncrancy విచిత్రవైఖరి, విచిత్రస్వభావం

Idle capacity నిరుపయోగ/అనుపయోగ సామర్థ్యం

Idling away వృధాగా కాలక్షేపం చేయడం

Idol worship విగ్రహారాధన

Idyll శృంగారకావ్యం, గ్రామీణ జీవితాన్ని తెలిపే రచన

Ignoble end అప్రతిష్టాకరమైన ముగింపు, అంతం

Ignominious అవమానకరమైన, లజ్జాకరమైన, నీచమైన

Ignoramus అవివేకి, చవట

Ignorance అజ్ఞానం

Ill-conceived advice అనాలోచితమైన సలహా

Ill-fammed అప్రతిష్టాకరమైన
Ill-will దురభిమానం, ద్వేషం, విరోధం
Illcit arrack దొంగసారా
Illegal అక్రమ
Illegal eranings అక్రమార్జన
Illicit అక్రమ, చట్టవిరుద్ధమైన, నీతిబాహ్యమైన
Illimitable అపరిమితమైన, అంతులేని
Illiteracy నిరక్షరాస్యత
Illiterates నిరక్షరాస్యులు
Illuminate ఉద్దీపనం చేయడం, వెలుగుతో నింపడం
Illusions భ్రమలు
Illusive భ్రమ, మోసపూరితమైన
Illustrious ప్రఖ్యాత, గొప్ప, ఆదర్శవంతమైన
Ilk అదేవిధమైన, అటువంటి
Imbibe పరిగ్రహించు
Imbue తొణికిసలాడు
Imbued with తొణికిసలాడుతున్న, నిండిన, నిబిడీకృతమైన
Immense చాలా, అమితమైన
Immense economic power అపారమైన ఆర్థికాధికారం, ఆర్థికశక్తి
Imminent danger సంభవించనున్న ప్రమాదం, పొంచివున్న ప్రమాదం
Immolation బలి ఇవ్వడం, ఆహుతి ఇవ్వడం
Immoral earnings వ్యభిచార, అక్రమ సంపాదన
Immoral property వ్యభిచారంద్వారా సంపాదించిన ఆస్తి
Immoral అవినీతి
Immortal feat అజరామరమైన కృత్యం
Immovable properties స్థిరాస్తులు
Impasionate appeal ఉద్వేగభరితమైన విజ్ఞప్తి
Immunity రోగనిరోధక శక్తి
Immure ఖైదులోపెట్టడం, ఏకాంతవాసం
Immutable ఎన్నటికీ మారని, అచంచలమైన, తిరుగులేని
Impair బలహీనపడడం
Impalpable అనుభూతంకాని
Impartial నిష్పక్షపాతంగా
Impartial judgement నిష్పక్షపాతమైన తీర్పు
Impasse ప్రతిష్టంభన
Impassive ఎటువంటి భావాలు లేకుండా, ఉద్వేగరహితంగా
Impeachment మహాభియోగం, అభిశంసన
Impeccable దోషరహితమైన, లోపరహితమైన
Impediment అవరోధం, అవాంతరం
Impending threat ముంచుకు వస్తున్న ముప్పు
Imperative అత్యవసరమైన, విధిగా చేయవలసిన, అనివార్యమైన
Imperceptible అగోచరమైన
Imperialist domination సామ్రాజ్యవాద ఆధిపత్యం
Imperious ఆజ్ఞాపించెడు, అహంభావం
Imperiousness దురంహంకారం, గర్వం
Impersonate మరొకరిలా వ్యవహరించడం, నటించడం, మారువ్యక్తిలా నటించడం
Imperviousness హింసాత్మకమైన, ఉగ్రమైన
Impetuous తొందరపాటు, వేగం, సాహసం
Impetuous energies పొంగులువారే శక్తి
Impetus ఉరవడి, ఊపు, ప్రోత్సాహంతో కూడిన
Implacable మొండితనం, పట్టువిడవని, శత్రుత్వం వహించడం
Implements of labour శ్రమసాధనాలు
Implication అంతరార్థం
Implicit పరిపూర్ణమైన, స్పష్టమైన
Import దిగుమతి, అర్థం, భావం
Import duty దిగుమతి సుంకం
Import restrictions దిగుమతి ఆంక్షలు
Importunate వేధించడం, పీడించడం, వేపుకు తినడం
Impose a fine జరిమానా విధించడం
Impost పన్ను, సుంకం
Imposter మరోవ్యక్తిగా నటించడం, వంచకుడు
Imposture మోసం, వంచన
Impotency నపుంసకత్వం
Impoverish పేదరికం కలుగజేయు, సత్తువపహరించుకుపోవు, దారిద్ర్యావస్థ
Imprecations శాపనార్థాలు, దూషణలు
Impregnable దుర్గమమైన, జొరబడలేని, దుర్భేద్యమైన
Impress upon దృష్టికి తీసుకురావడం, నొక్కిచెప్పడం

Impromputu speech అప్పటికప్పుడు చేసే ప్రసంగం
Improper conduct అనుచిత ప్రవర్తన
Important land mark ముఖ్యమైన గుర్తు/ఘట్టం
Improved method మెరుగైన పద్ధతి
Improvident దూరదృష్టి లేకపోవడం, భవిష్యత్తు గురించి ఆలోచించకపోవడం
Impudently తలబిరుసుతనంగా
Impugn ఆక్షేపించు, ప్రతిఘటించి, దాడిచేయు
Imputation ఆపాదించడం
In the wake of ఈ కారణంగా, తత్ఫలితంగా, ఈ సందర్భంగా, ఈదృష్ట్యా
In a broad outline స్థూలంగా
In a fix ఇరకాటంలో పడడం
In a given period ఒకానొకసమయంలో
In a nut shell క్లుప్తంగా, టూకీగా, సూక్ష్మంగా
In addition to అంతేకాకుండా, అదనంగా
In and out securities సెక్యూరిటీలు ఒకేసారి కొనడం, అమ్మడం
In as much as ఎందుచేతనంటే, కాబట్టి, అందువల్ల
In bad odour అగౌరవంగా, అప్రతిష్ఠతోకూడిన
In league with సంబంధం కలిగి ఉండడం, కుమ్మక్కు అవడం
In limine ప్రారంభంలోనే, ఆదిలోనే
In one's good books సదభిప్రాయం సంపాదించడం
In pari passu సమానస్థాయిలో
In principle సూత్రప్రాయంగా, సూత్రబద్ధంగా
In so far as ఆమేరకు
In the final analysis చివరికంటూ చూస్తే
In the main మొత్తంగా, ప్రధానంగా
In the nick of the time పీకలమీదికొచ్చాక, సరిగ్గా సకాలంలో
In the offing సంభవించనున్న
In the red రుణాలు, భారీనష్టాలు
In the true sense of the word మాటకు గల నిజమైన అర్థంలో, యదార్థంగా చూస్తే
In the wake of ఆ సందర్భంగా, వెనువెంటనే, తత్ఫలితంగా
In toto పూర్తిగా
In vogue అమలులోవున్న
In absentia పరోక్షంలో
Inadmissibility ఆమోదయోగ్యంకాని, అంగీకారమైన యోగ్యత
Inalieanable అనుల్లంఘనీయమైన
Inalienable right అనుల్లంఘనీయ హక్కు
Inalterable మార్చడానికి వీలులేని
Inanimate నిర్జీవ, చలనంలేని
Incar carate ఖైదు చేయడం, జైల్లో పెట్టడం
Incarcerate నిర్బంధించడం, జైలులో పెట్టడం
Incendiary ప్రజలను రెచ్చగొట్టడం
Incense ధూపం, రెచ్చగొట్టడం, ఆగ్రహం
Incentives ప్రోత్సాహకాలు
Inception ఆరంభం
Inchoate ఆరంభదశలో, ఇటీవలే ప్రారంభమైన
Incidental expenses సందర్భోచిత ఖర్చులు, పొదరుఖర్చులు
Incidentally సందర్భవశాత్తు
Incisive స్పష్టమైన, నిశితమైన
Incite రెచ్చగొట్టడం
Inclinations అభిరుచులు, ఇష్టానిష్టాలు
Including దానితోసహా
Income tax exmpetion ఆదాయం పన్ను మినహాయింపు
Incompatible పొసగని
Incompetence అసమర్థత
Inconceivable అనూహ్యమైన, ఊహించరానటువంటి
Inconclusive అసంపూర్ణమైన, ముగియని
Inconsistencies అనుగుణంగా లేని, పొంతన లేకపోవడం
Inconsonance with భేదం
Incontestable facts నిర్వివాదమైన, వివాదానికి తావులేని వాస్తవాలు
Incorporate క్రోడీకరించడం, పొందుపరచడం
Incorrect attitude అపసవ్యవైఖరి
Incorrigble మార్చడానికి సాధ్యంకాని
Incredulous నమ్మశక్యంకాని
Incriminatory documents నేరాన్ని తెలియజేసే పత్రాలు, నేరపూరిత పత్రాలు
Inculcate పెంపొందించు
Indebtedness రుణగ్రస్తత

Indecent behaviour అసభ్యప్రవర్తన
Indefeasible తిరుగులేని
Indefeasible right తిరుగులేని హక్కు ,మితి
Indemnification నష్టపరిహారం
Independent cadidate స్వతంత్ర అభ్యర్థి
Indestructible force అజేయమైన శక్తి
Index numbers సూచీ సంఖ్యలు
Indictment అభిశంసన
Indifatigable నిర్విరామంగా
Indifference ఉపేక్ష, ఉదాసీనత, నిర్లక్ష్యం
Indigo నీలిరంగు
Indispensable laws తిరుగులేని చట్టాలు
Indispensable alliance తిరుగులేని పొత్తు, మైత్రి
Indissoluble అభేద్యమైన
Individualism వ్యక్తివాదం
Individuality వ్యక్తిత్వం
Indomitable జయింప వీలుకాని, అజేయమైన
Inductive method ఆగమన పద్ధతి
Industrial and labour disputes పారిశ్రామిక, కార్మిక వివాదాలు
Industrial base పారిశ్రామిక పునాది
Industrial complex పారిశ్రామిక వాడ
Industrial enterprises పారిశ్రామిక సంస్థలు
Industrial expansion పారిశ్రామిక విస్తరణ
Industrial products పారిశ్రామిక ఉత్పత్తులు
Industrialisation పారిశ్రామికీకరణ
Industructible దుర్భేద్యమైన
Ineffably చెప్పవలవికాని, వర్ణించ వీలులేని
Ineffaceable చెరపడానికి వీలులేని
Inequalities అసమానతలు
Inequitable treaties అసమాన ఒప్పందాలు
Inert జడం, మందకొండితనం
Inestimable అమూల్యమైన
Inevitable అనివార్యమైన
Inexhaustible weather తరగని సంపద
Inexorable మొక్కవోని, పట్టు విడవని
Inexplicable వివరించ వీలులేని
Inextricably తప్పించుకొనడానికి వీలులేని, విడదీయ వీలుకాని
Infamous అపకీర్తి, అపఖ్యాతి
Infant industries శైశవ దశలోని పరిశ్రమలు
Infanticide శిశుహత్య
Infantile disorders బాలారిష్టాలు
Infatuation disorders మోహావేశం
Inferior నాసిరకం, తక్కువరకం, అల్పత్వం
Infertility వంధ్యత్వం
Infidelity ద్రోహం, విశ్వాసఘాతుకం, విశ్వాసహీనత
Infiltrators చొరబాటుదారులు
Infinitude అపారమైన, అనంతమైన
Inflarante delicto వ్యభిచరిస్తూ పట్టుబడడం
Inflation ద్రవ్యోల్బణం
Informal meeting ఇష్టాగోష్ఠి
Informal approach యాదాలాపంగా
Informer రహస్య సమాచారం అందించే వ్యక్తి
Infraction ఉల్లంఘన
Infrastructure (industry) ప్రాథమిక సౌకర్యాలు, ప్రాతిపదిక సౌకర్యాలు
Infringe అతిక్రమణ, ఉల్లంఘన
Infringement అతిక్రమించడం
Infructuous ఫలించకపోవడం
Ingenious నిశితమైన, తెలివిగల
Ingenuousness నిష్కపటమైన, నిష్కర్ష, బాహాటంగా
Ingrained దృఢపడిన, స్థిరంగా నెలకొన్న
Ingrate విశ్వాసంలేని
Ingratiate విశ్వాసం చూరగొనడం
Ingredients చేర్చబడిన వస్తువులు
Ingress దారి, అధికారం, స్వేచ్ఛ
Inherent అంతర్గత, అంతర్లీన
Inhernt powers అంతర్గతశక్తులు, సహజ శక్తులు
Inimical బద్ధవిరోధులైన శక్తులు, అననుకూలమైన
Initial ప్రాథమిక
Initiate ప్రారంభించు, మొదలెట్టు, ప్రోత్సహించు
Initiative చొరవ
Injuction స్టే, కోర్టు నిషేధపుటుత్తర్వు
Inner logic అంతర్గత తర్కం
Inner party democracy పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం
Inner powers అంతశ్శక్తులు
Innocent passage నౌకల స్వేచ్ఛా సంచార హక్కు

Innovation నవకల్పన, నూతన పరిశోధన

Innuendo దుష్ప్రచారం, పరోక్షంగా నింద వేయడం

Inoculation టీకాలు వేయడం

Inopportune అకాలమైన, తగని, పొసగని, అకారణమైన

Inorganic compounds నిరింద్రియసంయోగ పదార్థాలు, అసేంద్రియ పదార్థాలు

Inorganic metal అయస లోహం

Inoridnate delay అసాధారణ, తీవ్ర, అంతులేని జాప్యం

Inputs ఉత్పాదక సాధనాలు, ఉత్పాదక సరుకులు

Inquisition దర్యాప్తు

Ins and outs మంచిచెడ్డలన్నీ కూలంకషంగా తెలియడం

Insanity ఉన్మాదం, పిచ్చి

Insatiable తృప్తిలేని, అత్యాశ, పేరాశ

Insecticides క్రిమిసంహారకాలు

Inseparable అవిభాజ్య, విడదీయరాని

Inseparably connected విడదీయలేనంతగా కలిసిన, ముడిపడిన

Insidious విద్రోహపూరితమైన, కపటమైన

Insight into history చరిత్రను తరచి చూడడం, చరిత్రావలోకన

Insinuations అభాండాలు, ఆరోపణలు

Insomnia నిద్రపట్టకపోవడం, నిద్రలేమి

Instability అస్థిరత

Installed capacity వ్యవస్థాపిత సామర్థ్యం

Instaible thirst తీరనిదాహం

Instigate రెచ్చగొట్టడం

Institutional changes వ్యవస్థాపరమైన/సంస్థాగత మార్పులు

Instrument of accession సంవిలీన అధికార పత్రం

Instrument of class domination వర్గాధిపత్యానికి సాధనం

Instruments of labour శ్రమ పరికరాలు

Insurgents తీవ్రవాదులు, తిరుగుబాటుదారులు

Integral ఏకీకృత

Integral economic complex సమగ్ర ఆర్థిక వ్యవస్థ

Integral element సమగ్ర అంశం

Integral system సమగ్ర వ్యవస్థ

Integration సమగ్రత, ఏకీకరణ

Intellectual capabilities మేధో శక్తి సామర్థ్యాలు

Intellectual life of society సమాజపు మేధో జీవితం

Intellectual maturity మేధోపరిణతి, పరిపక్వత

Intelligentsia బుద్ధిజీవులు, మేధావులు, మేధావి వర్గం

Intesnsify ముమ్మరం చేయు

Intensive factors సాంద్ర అంశాలు

Inter alia ఇతర విషయాలతో బాటు

Inter sectoral స్థాయీ నియమావళి

Interaction సహకారం, పరస్పరప్రభావం

Inter connection అంతస్సంబంధం

Interdependence పరస్పర ఆధారిత

Interlocutory application న్యాయస్థానం ఆదేశం కోసం పెట్టుకున్న దరఖాస్తు

Inter governmental relations అంతర్ ప్రభుత్వ సంబంధాలు

Interim తాత్కాలిక

Interim payment తాత్కాలిక చెల్లింపు

Interlocatory judgement తాత్కాలిక తీర్పు

Intermediary దళారి, మధ్యవర్తి

Intermediate మధ్యంతర

Internal అంతరంగిక

Internal democracy అంతర్గత, అంతరంగిక ప్రజాస్వామ్యం

Internal link అంతస్సంబంధం

International affairs అంతర్జాతీయ వ్యవహారాలు

Internationalist organisation అంతర్జాతీయ వ్యవస్థీకరణ

International economy అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

International in spirit అంతర్జాతీయ తత్వం

International interdependence అంతర్జాతీయ పరస్పరాశ్రయత

International terrorism అంతర్జాతీయ దౌర్జన్యవాదం, ఉగ్రవాదం

International waters అంతర్జాతీయ జలాలు

Internationalist solidarity of the proletariat శ్రామికవర్గ అంతర్జాతీయ సంఘీభావం

Internecine రక్తపాత
Interpreter దుబాసీ, అనువాదకుడు
Interrogation ప్రశ్నించడం
Intervene కల్పించుకొను, జోక్యంచేసుకొను
Intervention జోక్యం
Intestate విల్లురాయకుండా చనిపోవడం
Intimidate బెదిరించడం
Intra vires అధికారాలకు లోబడి
Intractable మొండితనం, మూర్ఖత్వం
Intransigence దురాగ్రహం
Iintrepid నిర్భీతి, సాహసం
Intricacies లోతుపాతులు, చిక్కులు
Intricate operation జటిలమైన పనులు
Intrigue కుట్ర
Intrinsic value అంతర్గత/స్వతస్సిద్ధమైన విలువ
Iintrospection ఆత్మపరీక్ష, ఆత్మావలోకనం
Inundation వరద, నిండిపోవడం
Inundation canals వెల్లువనీటి కాలువలు
Invective అవమానం, దూషణ
Inveigle వంచించు, మోసగించు
Inveigh తీవ్రంగా దూషించడం
Inventors నూతన యంత్రకల్పనాదక్షులు
Invert తలక్రిందులుగా
Investigate పరిశోధించు, దర్యాప్తుచేయు
Investment propensity పెట్టుబడి ప్రవృతి
Invidious ద్వేషం కలుగచేయడం, రెచ్చగొట్టడం
Invincible strength తిరుగులేని శక్తి, అజేయమైనశక్తి
Inviolability of frontiers (దేశ) సరిహద్దుల అనుల్లంఘనీయత
Invisible hand అదృశ్యహస్తం
Imitation jewellery నకిలీ ఆభరణాలు
Ipso facto ఆ చర్య మూలంగానే
Ipso jure చట్టం, శాసనం వర్తించడం వల్ల
Irascible ఆగ్రహించడం, కోపగించడం
Iratemob కోపోద్రిక్తమైన గుంపు
Ire కోపం, ఆగ్రహం
Irk విసిగించడం, బోరుకొట్టడం
Iron age లోహయుగం
Iron and steel ఇనుము, ఉక్కు
Iron ore ఇనుపఖనిజం, ముడిఇనుము
Iron hand కఠినంగా, నిర్దాక్షిణ్యంగా
Ironic వ్యంగ్యం
Irrational విజ్ఞత లోపించిన, నిర్హేతుకమైన
Irreconcilable attitude రాజీలేని వైఖరి
Irrecovable reality తిరుగులేని వాస్తవం
Irrefutable ఖండించ వీలులేని, తిరుగులేని
Irremediable వీలుపడని, కుదరని, మార్చ వీలులేని
Irresistible తిరుగులేని, వెనుకకు తీసుకోలేని, రద్దుచేయ వీలులేని
Irrigated farming మాగాణి సాగు
Irrigation నీటిపారుదల
Irrigation facilities నీటిపారుదల సౌకర్యాలు
Isolate ఒంటరిగా, దూరంగా ఉంచడం
Isolated phenomenon ప్రత్యేక ఘటన
Isolation from the masses ప్రజాబాహుళ్యం నుండి విడిపోవడం, వేరుపడటం
Issue of capital మూలధనం జారీ
Issue of letters of credit పరపతి లేఖ జారీ
Issued capital జారీ చేసిన మూలధనం
It stands to reason వివేకవంతమైన, హేతు పూర్వకమైన
Itemise వివరాలు, జాబితా
Itinerary పర్యటన వివరాలు
Its own character స్వీయలక్షణం, తనదైన స్వభావం
Its speaks to itself చెప్పకనే చెప్పడం

J

Jack tree పనసచెట్టు
Jackal గుంటనక్క
Jactitation ప్రగల్భాలు పలకడం, శరీరాన్ని అటూ, ఇటూ కదపడం
Jade పచ్చరాయి (నవరత్నం).
Jaggery బెల్లం
Jail bird జైలుపక్షి
Jail manual జైలు నిబంధనావళి
Jamborre పెద్ద ఊరేగింపు, ర్యాలీ, ఉత్సవం

Jargon పడికట్టుపదజాలం
Jasmine మల్లెపూవు
Jaspar సూర్యకాంతం
Jassids ఆకుముడత, పసల దోమలు
Jaundice కామెర్లు
Jaunt వినోదయాత్ర
Jaw దవుడ
Jay తెలివితక్కువవాడు
Jay riding రోడ్డుమీద ఇష్టం వచ్చినట్టు వాహనాన్ని నడపడం
Jay walker రోడ్డుమీద ఇష్టం వచ్చినట్లు నడిచేవ్యక్తి
Jealousy అసూయ, ఓర్వలేనితనం
Jeer at వెక్కిరించడం
Jehad పవిత్ర మతయుద్ధం
Jeopardise ముప్పు, ప్రమాదం, భగ్నం కావడం
Jetsam ప్రమాదంలో వున్న నౌకలోంచి బరువు తగ్గించడానికి సరకు విసిరివేయడం
Jewel Beetle 20 వెళ్ళ పురుగు
Jewels ఆభరణాలు
Jiffy వెంటనే, త్వరగా
Jingle ఘల్లు ఘల్లుమనే ధ్వని
Jingoism మితిమీరిన జాతీయ దురహంకారం
Job oriented course ఉద్యోగానికి ప్రాధాన్యత నిచ్చే కోర్సులు
Joint account ఉమ్మడి ఖాతా
Joint committee సంయుక్త కంపెనీ
Joint family సమష్టి కుటుంబం
Joint farming ఉమ్మడి సేద్యం
Joint holding ఉమ్మడి కమతం
Joint ownership సంయుక్త యాజమాన్యం, ఉమ్మడి యాజమాన్యం
Joint parliamentary committee సంయుక్త పార్లమెంటరీ కమిటీ (లోకసభ కార్యవర్గం)
Joint resolution సంయుక్త తీర్మానం
Joint secretary సంయుక్త కార్యదర్శి
Joint select committee సంయుక్త పరిశీలన సంఘం
Joint session సంయుక్త సమావేశం
Joint sitting of the legislature శాసనసభల సంయుక్త సమావేశం
Joint staff council సంయుక్త సిబ్బంది మండలి
Joint tenents ఉమ్మడి కౌలుదార్లు
Joint trial ఉమ్మడి విచారణ
Joint ventures సంయుక్త యోజనలు, ప్రాజెక్టులు
Joint will ఉమ్మడి వీలునామా
Jointure స్త్రీధనం, భార్య ఆస్తి, భార్యకు వదిలి వెళ్ళిన ఆస్తి
Jolly good fellow ఎప్పుడూ సరదాగా ఉండే వ్యక్తి, రంగేళీ
Jolt విస్మయం, దిగ్భ్రాంతి, కుదుపు, అదురుదెబ్బ
Journalism పత్రికారచన
Journalist పత్రికారచయిత, పాత్రికేయుడు
Jovial చాలా సరదాగా, ఉల్లాసంగా
Jubilant ఉల్లాసభరితమైన
Jubilee celebration రజతోత్సవం
Judas kiss మోసపూరిత చర్య, తేనె పూసిన కత్తి
Judgement తీర్పు
Judgement nisi ప్రారంభ తీర్పు
Judgement with costs ఖర్చులతోసహాతీర్పు
Judicial activism న్యాయశాస్త్ర క్రియాశీలత
Judicial seperation న్యాయరీత్యా విడిపోవడం, చట్టరీత్యా విడిపోవడం
Judiciary న్యాయశాఖ
Judicial custody చట్టరీత్యా నిర్బంధం, జ్యుడీషియల్ కస్టడీ
Judicious విజ్ఞతాయుతమైన వైఖరి, వివేకంతో కూడిన
Jugglery నైపుణ్యం, నేర్పు, గారడీ
Jujube రేగుచెట్టు
Juma అరబీ భాషలో శుక్రవారం
Jumble కలగాపులగం, గందరగోళం
Jump at a conclusion తొందరపడి నిర్ధారణకు రావడం
Jump one's bail పారిపోవడం, బెయిల్ నుండి తప్పించుకు పారిపోవడం
Junk yard పనికిరాని చెత్తవుంచే ప్రదేశం
Junta సైనిక ముఠా
Jupiter గురుడు (బృహస్పతి)
Juridical equality చట్టరీత్యా సమానత
Jurisdiction చట్టపరిధి
Jurisdiction of the court న్యాయస్థానం పరిధి

Jurisprudence న్యాయ నిబంధనలు
Jurists న్యాయశాస్త్ర పండితులు
Jury న్యాయ విర్ణేతలు
Jury box న్యాయమూర్తి కూర్చునే స్థలం
Just న్యాయబద్ధమైన
Just compensation న్యాయబద్ధమైన పరిహారం
Just social system న్యాయమైన సామాజిక వ్యవస్థ
Just war న్యాయసమ్మతమైన యుద్ధం, న్యాయ పోరాటం
Jústifiable సమర్థనీయమైన
Justifiable homicide ఆత్మరక్షణార్థం హత్య
Justification సమర్థించదగిన
Justify సమర్థించుకోవడం
Jut out ముందుకు పొడుచుకువచ్చిన
Juvenile Court బాలనేరస్తులను విచారించే కోర్టు
Juvenile deliquent బాలనేరస్తుడు
Juxtaposition పక్కపక్కనే

K

Keen competition తీవ్రపోటీ
Keen critical thought నిశిత విమర్శనాత్మక దృష్టి
Keen sense of artistic expression నిశిత కళాత్మక వ్యక్తీకరణ
Keep abreast వెనుకబడకుండా ఉండడం, అన్నీ తెలుసుకోవడం
Keep away దూరంగా ఉంచడం, ఉండడం
Keep back దూరంగా ఉంచడం
Keep from నివారించడం, అడ్డగించడం
Keep on కొనసాగించడం
Keep one's fingers crossed వేచి చూద్దామనే ధోరణి అవలంబించడం
Keep to కట్టుబడి ఉండడం
Keep up నిలబెట్టుకోవడం, నిలబెట్టడం
Keep your shirt on సహనంగా ఉండడం
Keroptera గబ్బిలాలు
Key aspects కీలకాంశాలు
Key elements కీలక పదార్థాలు
Key means కీలక సాధనాలు
Keynote address ప్రధాన ప్రసంగం
Kick backs ముడుపులు
Killing on the stock market స్టాక్ మార్కెట్లో విపరీతమైన లాభాలు పొందడం
Kinder garten బాలవాడి
Kindle రగులించు, రగుల్కొల్పు, ప్రజ్వలింపజేయు
Kinship సన్నిహిత బాంధవ్యం, రక్తసంబంధం
Knock down prices చాలా తక్కువధరలు, కారుచౌక ధరలు
Kite గద్ద, గాలిపటం
Kiteflying గాలికబుర్లు
Kitten పిల్లికూన
Kleptomania దొంగబుద్ధి, చేతివాటుతనం
Knack చమత్కారం
Knave నిజాయితీ లేకపోవడం, రోగ్, రాస్కెల్, పనివాడు
Knock out ఓడిపోవడం, పోటీలేని వేలంపాట
Knock off తేల్చడం, పరిష్కరించడం
Knell గంటలు మోగడం
Knock about తిరగడం
Knock down డీకొనడం, దెబ్బతినడం
Knot ముడి, క్లిష్టమైన విషయం
Knotty problem జటిలసమస్య
Knowhow సాంకేతిక పరిజ్ఞానం
Knew no bounds అవధులులేని
Kowtow లొంగిపోవడం, దాసోహం
Kudos ప్రశంస, పొగడ్త, అభినందన

L

Lab Lab bug చిక్కుడు నల్లి
Lab lab sphinx దెయ్యపుపురుగు
Labiology పెదవుల కదలిక అధ్యయనశాస్త్రం
Laborious క్లిష్టతరమైన
Labour achievement శ్రామిక విజయాలు
Labour activity శ్రామిక కార్యలాపాలు
Labour cooperative societies కార్మిక సహకార సంఘాలు
Labour dispute కార్మిక వివాదం

Labour exploits శ్రామిక వీరకృత్యాలు, శ్రామిక రంగంలో సాహసకృత్యాలు
Labour intensive ముమ్మరమైన శ్రమ
Labour laws శ్రామిక న్యాయసూత్రాలు, కార్మిక చట్టాలు
Labour movement కార్మికోద్యమం
Labour, organised సంఘటిత శ్రమ, శ్రామికులు
Labour oriented education శ్రామికులకోసం విద్యాబోధన
Labour power శ్రమశక్తి
Labour productivity శ్రామిక ఉత్పాదకత
Labour resources శ్రామిక వనరులు, శ్రామిక బలగాలు
Labour semesters శ్రామిక బోధనాతరగతులు
Labour traditions శ్రామిక సంప్రదాయాలు
Labour unrest కార్మిక అశాంతి
Labour ward ప్రసూతి వార్డు
Labour welfare కార్మిక సంక్షేమం
Labour-pains పురిటినొప్పులు
Labyrinth దుర్గమం, పద్మవ్యూహం
Lace లేసు
Lace wing bug చెక్కగోమారులు
Lacerate కోయడం, గాటుపెట్టడం
Lack lustre కాంతివిహీనం
Lack of disciplin క్రమశిక్షణలోపం
Lack of divisibility విభజనకు వీలులేకపోవడం
Lack of double coincidence of wants రెండు కోర్కెలమధ్య సమన్వయం లేకపోవడం
Lack of measure of value విలువ కొలత లోపించుట
Lack of store of value విలువ నిధి లేకుండుట
Lackadasisical జడత్వం, చురుకులేని ధోరణి
Lackey పనివాడు
Laconic సంక్షిప్త
Lacetotmeter క్షీరమాపకం, లాక్టోమీటర్
Lacrimation కన్నీళ్ళు
Lacuna లోపం
Lady in waiting పరిచారిక
Lady's finger బెండకాయ
Laid down rules విధించిన నియమాలు
Laissez faire స్వేచ్ఛావిపణి
Lamb గొర్రెపిల్ల
Lamb (Investor) అనుభవంలేని ఇన్వెస్టర్
Lame duck company నష్టాల్లో వున్న కంపెనీ
Lame excuse కుంటిసాకు
Lamentable శోచనీయమైన, విచారకరమైన
Land acquistion భూసేకరణ
Land betterment భూ అభివృద్ధి
Land locked state భూమి మధ్యమున్న ప్రాంతం
Land mark గుర్తు, చిహ్నం, హద్దురాయి
Land mortgage bank భూమితనఖా బ్యాంకు
Land reforms భూసంస్కరణలు
Land survey భూమి కొలత, సర్వే
Land-locked భూమధ్య
Landslide victory ఘనవిజయం
Languish కృశించిపోవడం, కుష్కించిపోవడం
Lank పలుచని, సన్నని
Lantil ముసిరిపప్పు
Lapis-lazuli వైడూర్యం
Lapse కాలదోషంపట్టు, కాలాతీతం
Lapse of a policy రద్దయిన పాలసీ
Lapse of time కాలాతీతం
Larceny చట్టవిరుద్ధంగా, అక్రమంగా ఆస్తి సంపాదించడం
Large hearted విశాల హృదయం, ఉదారవైఖరి
Larynx స్వరపేటిక
Lascivious కామం, మోహం, మోహావేశం
Lash out at విమర్శించడం, దాడిచేయడం
Lassitude సోమరితనం, మందకొడితనం
Last long కలకాలం ఉండడం
Last resort చివరికి, వేరే గత్యంతరంలేక
Last rites అంత్యక్రియలు
Latent నిద్రాణమైవున్న
Latest development తాజాపరిణామాలు
Latitude అక్షాంశం
Lave స్నానం చేయడం
Law చట్టం, నియమం, శాసనం
Law enforcement bodies చట్టాలు అమలు పరచే సంస్థలు
Law maker శాసన నిర్మాత
Law making body శాసన నిర్మాణ సంస్థ

Law of confirmity అనుగుణ్యతా నియమం
Law of diminishing returns క్షీణప్రతిఫల సూత్రం
Law of life జీవిత నియమం
Law of social development సామాజిక పరిణామ నియమం
Law of the correspondence అనుగుణంగా ఉండాలన్న నియమం
Law of value విలువ నియమం
Law-abiding చట్టానికి కట్టుబడివుండే
Lawful custody చట్టబద్ధ నిర్బంధం
Lawlessness అరాచకత్వం
Laxity of morals నీతిలోపించడం, దిగజారడం
Lay aside వదలిపెట్టడం, త్యజించడం, పక్కకు పెట్టడం
Lay by భవిష్యత్తుకోసం నిల్వ
Lay down త్యాగం, బలిదానం, నిర్ణయించడం
Lay foundation stone శంకుస్థాపన చేయు
Lay man సామాన్యుడు
Lay off తొలగించడం, నిలుపుచేయడం, వది లేయడం
Lay out ఏర్పాటుచేయడం, సిద్ధంచేయడం, ఖర్చు చేయడం
Lay up with మంచంపట్టడం
Lead off ప్రారంభంకావడం
Leader of the house శాసనసభాపక్షనాయకుడు
Leader of the opposition ప్రతిపక్షనాయకుడు
Leading revolutionary force ప్రధాన విప్లవ శక్తి
Leading role ప్రముఖ పాత్ర
Leading sector ప్రధాన రంగం, పురోగామి రంగం, అగ్రరంగం
Leaf beetle పెంకుపురుగు
Leaf capsid bug పచ్చనల్లి
Leaf curl తోకాకు పురుగు
Leaf flight చారల ఎండుతెగులు, గోధుమ రంగుపచ్చ
Leaf hopper పసరు పురుగు
Leaf roller నాముతెల్ల తెగులు
Leaf not ఆకుకుళ్ళు తెగులు
Leaf spot ఆకుపచ్చ తెగులు
Lear webber ఆకుముడత పురుగు, ఆకుతొలుచు పురుగు
Leaf weevil బిళ్ళపురుగు, ముక్కపురుగు
Lean on ఆధారపడటం, ఆనుకోవడం
Learning మొగ్గుచూపడం, వాలడం
Lease లీజు, అద్దె, కౌలు
Lease deed లీజుఒప్పందం/కౌలు ఒప్పందం
Leave in the lurch నట్టేట్లో ముంచడం, కర్మకు వదిలివేయడం
Leave no stone unturned శక్తివంచనలేకుండా అన్ని ప్రయత్నాలు చేయడం
Leer చెడ్డచూపు
Left unity వామపక్ష ఐక్యత
Left wing opportunism అతివాద అవకాశ వాదం
Left handedness ఎడంచేతివాటం, పుర చెయ్యివాటం
Left-wing communism an infentile disorder అతివాద కమ్యూనిజం ఒక బాలరిష్టం
Left-wing forces అతివాదశక్తులు, వామపక్ష శక్తులు
Legacy వారసత్వం
Legal adjudication న్యాయనిర్ణయం
Legal adviser న్యాయసలహాదారు
Legal heir చట్టబద్ధమైన వారసుడు
Legal profession న్యాయవాదవృత్తి
Legal regulations న్యాయనిబంధనలు
Legallity న్యాయబద్ధత
Legally untenable చట్టరీత్యా సమర్థనీయం కాని
Legend వీరోచిత గాథ
Legendary గాథాప్రశస్తినందుకున్న
Legion అధికసంఖ్యలో
Legislation చట్టాలు
Legislative assembly శాసనసభ/చట్టసభ
Legslative council శాసనమండలి
Legitimate న్యాయమైన, సక్రమ
Legitimate requirements న్యాయమైన అవసరాలు
Legitimate rights న్యాయమైన హక్కులు
Lemon tree నిమ్మచెట్టు

Lend a hand సాయం అందించడం, చేయూత ఇవ్వడం
Lend one's ear to వినిపించుకోవడం, ఆల కించడం, చెవిమొగ్గడం
Lenient punishment సామభూతితో తక్కువ శిక్ష విధించడం, తేలికరకం శిక్ష
Leo సింహరాశి
Leprosy కుష్ఠు
Lessons of history చరిత్ర నేర్పిన పాఠాలు, చరిత్ర గుణపాఠాలు
Let down నిరుత్సాహపరచడం, కొంపముంచడం
Let not the gras grow under one's feet కాలం వృధాచేయకుండా ఉండడం
Let off వదిలివేయడం, దిగడం
Let on తెలియనివ్వడం
Let out అద్దెకివ్వడం, విడుదల చేయడం
Let up లోపం, తగ్గుదల ఉధృతి తగ్గుదల
Lethal ప్రాణాంతకమైన
Lethal weapons మారణాయుధాలు
Lethargic మందకొడితనం
Lethargic abstinancy అలసత్వంతో కూడిన మొండితనం
Letter and spirit అక్షరాలా, స్ఫూర్తిగా
Letter - pad politician కేవలం పేరుకు మాత్రమే, అరకొర పెత్తనం
Leucaemia బ్లడ్ కాన్సర్
Leucoderma బొల్లి
Leviathan సముద్రజంతువు, భారీపరిమాణం
Levity తేలిక, మలకవ
Levy సుంకం
Lexicography డిక్షనరీల రచన, కూర్పు, నిఘం టువుల కూర్పు
Liason సమన్వయం
Libel అప్రతిష్టపాలుచేసే విధంగా రాయడం
Liberal monetary and credit policy ఉదార ద్రవ్య పరపతి విధానం
Liberalisation policy సరళీకృత విధానం
Libel ruit పరువునష్టం దావా
Libidinous కామాతురత
Libra తులారాశి
Lice పేను
Licentious నిబంధనలపట్ల నిర్లక్ష్యం
Lieu బదులుగా
Life support జీవనాధారం
Life irrigation system ఎత్తిపోతల నీటిపారుదల విజ్ఞానం
Lightening strike మెరుపుసమ్మె
Like-minded parties భావసారూప్యతగల పార్టీలు
Lilt లయబద్ధంగా కదలడం
Lily లిల్లీపువ్వు, తెల్ల కలువ
Limbo ప్రవాసం, నరకం, విస్తృత ప్రాంతం
Lime సున్నం
Lime light ప్రాముఖ్యం, ప్రధానంగా, పేరు ప్రతిష్ఠలు
Limited war పరిమిత యుద్ధం
Limpid విస్పష్టమైన, పారదర్శకమైన
Line of actual control వాస్తవాధీనరేఖ
Linguist భాషాశాస్త్రవేత్త
Linseed oil అవిశె నూనె
Lion's share అత్యధిక భాగం, శ్రేష్ఠభాగం, పెద్దవాటా
Lip service పై పై మాటలు, నామమాత్ర విషయం
Liquid assets ద్రవ్య ఆస్తులు, నగదు సంపద, ఆస్తులు
Liquidate రద్దు, నిర్మూలన
Liquidity a company కంపెనీని రద్దుచేయడం/ ఆస్తులు అమ్మి అప్పులు తీర్చడం
Liquidity ద్రవత్వం
Liquidity preference ఆస్తుల్ని ద్రవ్యరూపంలో వుంచడం
Listed securities జాబితాలో చేర్చిన సెక్యూరి టీలు
Listing of securities సెక్యూరిటీలను జాబితాలో చేర్చడం
Lite pendenti వ్యాజ్యకాలీన
Literal translation మక్కికి మక్కీ అనువాదం
Literally అక్షరాలా
Literary heritage సాహితీవారసత్వం
Literary luminaries సాహితీస్రష్టలు, ప్రతిభా సాహితీవేత్తలు
Little కొంచెం, చిన్న, దాదాపులేనట్లే
Little leaf వెర్రితల

Littoral countries తీరస్థ, తీరసాంద్ర దేశాలు
Live force సజీవశక్తి
Live labour సజీవశ్రమ
Live up to ఆశించిన విధంగా ఉండడం
Live wire కరెంటు ఉన్న తీగ
Livelihood జీవనోపాధి
Liver కాలేయం
Livid పాలిపోయిన, నీలంరంగు
Living standards జీవనప్రమాణాలు
Lizard బల్లి
Loath విముఖత, సహ్యాభావం
Lobby లాబీవర్గాలు, గూడుపుఠాణి
Lobster ఎండ్రకాయ
Local organs of state power స్థానిక రాజ్యాధికార సంస్థలు
Lock horns with పోట్లాటకు దిగడం
Lock-up లాకప్, తాత్కాలిక జైదు
Locus standi జోక్యం చేసుకునే హక్కు
Locust మిడత
Loft అటక
Lofty moral ideals ఉదాత్త, నైతిక ఆదర్శాలు
Logarithms సంవర్గమానాలు
Loggerheads తంపులు పెట్టడం, వైరుధ్యం,

Logic of history చరిత్రతర్కం
Logical హేతుబద్ధమైన, సహజమైన తర్కబద్ధమైన
Logical continuation సహజమైన పర్యవసానం
Logical stage తర్కవిహిత దశ
Logically consistent పొల్లుపోని తార్కికదృష్టి
Long gestation period projects దీర్ఘఫలన కాలం ఉన్న ప్రాజెక్టులు, దీర్ఘకాల నిర్మాణ దశ కల ప్రాజెక్టులు
Long on rhetoric మాటలెక్కువ, పనితక్కువ
Long pepper పిప్పళ్ళు
Long sight దూరదృష్టి
Long smut కాటుక తెగులు
Long standing ఎంతోకాలంగా వున్న, దీర్ఘ కాలంగావున్న
Long term దీర్ఘకాలం
Long term aggrement దీర్ఘకాలిక ఒప్పందం
Long term investment దీర్ఘకాలిక పెట్టుబడి
Long term perspective దీర్ఘకాలిక (అవకాశాల అవగాహన) దృక్పథం
Longevity సుదీర్ఘజీవనం, దీర్ఘాయుష్షు.
Longing కోరిక
Longitude రేఖాంశం
Look ahead భవిష్యత్ ప్రణాళిక, ఎదురు చూడడం, ముందుచూపు
Look around వెదకడం
Look away చూపుమరల్చడం
Look back on గతాన్ని గుర్తుచేసుకోవడం
Look down on చీదరించుకోవడం
Look down upon చులకనగా చూడడం
Look forward to (ఆశతో) ఎదురుచూడడం
Look in వెళ్ళి చూపించడం, పరామర్శించడం
Look into దర్యాప్తు, పరిశీలించు
Look over పరిశీలించడం
Look through పరిశీలనగా చూడడం
Look through coloured glasses రంగు టద్దాల్లోంచి చూడడం, పక్షపాత వైఖరితో ఉండడం
Look to ఆశించడం
Look up మెరుగుపడడం, పెరగడం, వెతకడం, పరిచయం చేసుకోవడం
Look up to గౌరవించడం
Loom మగ్గం
Loomming large ముంచుకొస్తున్న
Loop holes లోపాలు, లొసుగులు
Looting దోపిడీచేయడం
Lopsided development ఏకపక్ష అభివృద్ధి
Lost labour శ్రమవృధాకావడం
Lotus తామరపూవు
Lotus eater తామరాకుమీద నీటిబొట్టులా
Lout నమ్రత, లొంగుబాటు, గౌరవంగా తల వంచడం
Low profile అణిగిమణిగి
Low-key electioneering మందకొడి ఎన్నికల ప్రచారం, తక్కువస్థాయిలో ఎన్నికల ప్రచారం
Lower appellate court దిగువ అప్పీలు కోర్టు
Lower rungs దిగువ శ్రేణులు
Lowest ebb పూర్తిగా క్షీణించిపోవడం
Loyalty విధేయత

Loyalty to one's comitments స్వీకరించిన బాధ్యతలకు మాటకు కట్టుబడి ఉండడం, వాగ్దానపాలన .మితి
Lubricious మన్నవి, చపలత్వం, వ్యభిచారం
Lucrative అత్యంత లాభదాయకమైన
Lugubrious విచారం, దుఃఖం
Lull మౌనం, నిశ్శబ్దం, తాత్కాలిక ప్రశాంతత
Lull before storm తుఫానుముందటి ప్రశాంతత
Lullaby లాలిపాటలు, జోలపాటలు
Lump in the throat గద్గదస్వరంతో
Lump sum ఏకమొత్తంగా
Lumpen elements అలగాజనం
Lumpen proletariat ఉత్పత్తితో సంబంధంలేని శ్రామిక వాదం
Lunar eclipse చంద్రగ్రహణం
Lunatic asylum పిచ్చాసుపత్రి
Lurk పొంచి ఉండు, పొంచివున్న
Luxury goods విలాస వస్తువులు
Lymphosar coma లింఫ్ క్యాన్సర్
Lynching చావగొట్టడం, చితక్కొట్టడం (పట్టుబడిన నిందితుణ్ణి)
Lyricism భావుకత, కవితాకమనీయత

M

Macabre దారుణమైన
Mace అధికారదండం
Machiavellian కుటిలత, మోసపూరిత, ద్వంద్వ వైఖరి, రెండునాల్కల వైఖరి
Machinations కుట్రలు, కుయుక్తులు
Macro స్థూల
Macro-economics స్థూల అర్థశాస్త్రం
Mad at ఆగ్రహం, అమితాకర్షణ
Maelstrom ఘటనల సుడిగుండం
Mafia రహస్యముఠా, రహస్యనేరస్థముఠా
Magnanimity ఉదారబుద్ధి, దానస్వభావం
Magnetometer అయస్కాంత క్షేత్రాలను కొలిచే సాధనం
Magniloquent నాటకీయంగా మాట్లాడటం
Magnitude విస్తృతి
Magnolia చెంపకం పువ్వు
Magnum opus గొప్ప సాహిత్యకృతి
Main ప్రధానమైన
Main component ప్రధాన అంతర్భాగం
Main directions ప్రధానఅంశాలు, ప్రధాన దిశలు
Main element ప్రధాన మూలకం, ప్రధానాంశం
Main kinds ప్రధానమైన రకాలు
Main source ప్రధాన మూలాధారం
Main stay ప్రధాన ఆధారం
Mainspring చోదకశక్తి
Maintain నిర్వహించు
Maintenance నిర్వహణ
Maintenance in old age వృద్ధాప్యంలో పోషణ, సంరక్షణ
Maize మొక్కజొన్న
Major function ప్రధాన విధి
Major tasks ప్రధాన కర్తవ్యాలు
Make a clean breast of అంగీకరించడం, పూర్తిగా ఒప్పుకోవడం
Make a fool of oneself అసమర్థత చాటుకోవడం
Make a mess గందరగోళం సృష్టించడం
Make a splash ఆట్టహాసం చేయడం
Make amends for భర్తీచేయడం, నష్టపరిహారం ఇవ్వడం
Make away with దొంగిలించడం
Make fun of ఎగతాళి చేయడం
Make hay while the sun shines దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవడం
Make headway ప్రగతి సాధించడం
Make much ado about nothing గోరంతలు కొండంతలు చేయడం
Make of అర్థం చేసుకోవడం
Make out అర్థం చేసుకోవడం
Make up సిద్ధం చేసుకోవడం, పూర్తిచేయడం, మేకప్
Make-shift arrangements తాత్కాలిక ఏర్పాట్లు
Making charges మజూరీ, కూలి
Mal de mer సముద్రప్రయాణంలో కడుపు త్రిప్పడం
Mala fide చెడ్డతలంపుతో

Mal administration దుష్పరిపాలన
Malaise అస్వస్థత
Mal distribution అనుచితపంపకం
Maledictions శాపం
Malefactor దుష్టుడు, చెడ్డపనులు చేసేవాడు
Malefic దుష్ప్రభావం
Malevolence పగ, ద్వేషం
Malignant tumor కేన్సర్‌గల కణితి
Malinger పనిదొంగ
Mal nutrition అపౌష్టికాహారం
Mal odorous దుర్గంధం
Mal pracatices అవకతవకలు
Mammoth భారీప్రదర్శన
Man in the street సామాన్యుడు
Man of parts సమర్థుడు
Man's calling మానవధర్మం
Man's social being మనిషి సామాజిక ఉనికి, సంఘజీవి
Managerial efficiency నిర్వహణ సామర్థ్యం
Managerial independence నిర్వహణ స్వాతంత్ర్యం
Mandamus కోర్టు ఆదేశం
Mandate తీర్పు
Mane జూలు
Mango-ginger మామిడి అల్లం
Manifest అభివ్యక్తీకరించు
Manifesto ప్రణాళిక
Manoeuvre నేర్పుగా వ్యవహరించడం, విన్యాసం
Manometer వాయువుల ఒత్తిడిని కొలిచేసాధనం
Manual నియమసంపుటి
Manufactured goods తయారైన వస్తువులు, తయారీ సరకులు
Manufacturing industries ఉత్పత్తి పరిశ్రమలు, వస్తూత్పాదక పరిశ్రమలు
Manure ఎరువు
Manuscript వ్రాతప్రతి
Map out పథకం తయారుచేసుకోవడం
Marand కొల్లగొట్టు
Marble పాలరాయి
Marginal efficiency of capital మూలధన ఉపాంత సామర్థ్యం
Margosa (Neem) tree వేపచెట్టు
Marine archeology సాగరగర్భ పురావస్తు శాస్త్రం
Marigold బంతిచెట్టు
Maritime సముద్రయానం
Mark down, up ధరలు తగ్గించడం, పెంచడం
Market fluctuations విపణి హెచ్చుతగ్గులు, ఒడిదుడుకులు
Market spontaneity విపణి అయత్నకృత స్వభావం
Marketable goods విక్రయవస్తువులు
Marketable product విక్రయ ఉత్పత్తి
Mars అంగారకుడు
Martial law సైనిక శాసనం
Martial rule సైనిక పాలన
Martinet చండశాసనుడు, పెత్తనం చెలాయించే వ్యక్తి
Martyr అమరుడు, త్యాగజీవి
Masculine superiority పురుషాధిక్యత
Masochist బాధనుంచి ఆనందాన్ని పొందేవాడు
Mass genocide మూకుమ్మడి హత్యాకాండ
Mass media ప్రచార సాధనాలు
Mass organisations ప్రజాసంఘాలు
Mass psychology సామూహిక మనస్తత్వం
Massacre మూకుమ్మడి హత్యాకాండ
Masses ప్రజాబాహుళ్యం
Master piece కళాఖండం
Master plan బృహత్ ప్రణాళిక
Match up నప్పడం, సరిపోవడం
Material పదార్థం
Material and technical foundation పాదార్థిక, సాంకేతిక పునాది
Material benefits పాదార్థిక ప్రయోజనాలు
Material goods భౌతిక వస్తువులు
Material wealth భౌతిక సంపద
Materialist view of history చరిత్రను గురించిన భౌతికవాద దృక్పథం
Materalist world out look భౌతికవాద ప్రపంచ దృక్పథం
Maternity centre ప్రసూతికేంద్రం
Matricide మాతృహత్య

Matter of principle సూత్రరీత్యా
Mature పరిణత
Maturity of judgement పరిణతదృష్టి
Maundering వాదస్తం, గొణగడం, సణగడం
Maverick అడ్డూ అదుపూలేని
Mawkish వెగటు, విసుగు
Maximum గరిష్ట
Mayhem హింసాకాండ
Meagre కొద్దిగా, అతిస్వల్ప
Meagre soil నిస్సారమైన భూమి
Mealy bugs పిండిపురుగు
Mealy wings పొలుసుపురుగు
Meander తిరగడం, సంచారం
Meaningful say in running the state ప్రభుత్వ నిర్వహణలో మాటకు చెల్లుబాటు ఉండడం
Means సాధనాలు
Means of labour శ్రమసాధనాలు
Means of production ఉత్పత్తి సాధనాలు
Measles పొంగు
Measure of labour శ్రమ కొలమానం
Measure of value విలువ కొలమానం
Measure up ఆశించిన ప్రమాణానికి చేరుకోవడం
Measuring methods గణన విధానాలు, మదింపు పద్ధతులు
Mechanism యంత్రాంగం
Meddle అనవసర జోక్యం
Mediation మధ్యవర్తిత్వం
Mediocre మిడిమిడిజ్ఞానంగల
Meditation ధ్యానం
Medium of exchange వినిమయ మాధ్యమం, మార్పిడి మాధ్యమం
Medium term loans మధ్యకాలిక రుణాలు
Meet ones' waterloo తిరుగులేని ఓటమి, పరాజయం పాలుకావడం
Meeting in camera రహస్య సమావేశం, జనాంతిక సమావేశం
Megalomania తానే గొప్పవాడననే భ్రమ
Melee గందరగోళం
Memorable event చిరస్మరణీయ ఘటన
Memorandum of association సంస్థాపన పత్రం
Menace ప్రమాదం, ముప్పు
Menage గృహసంబంధమైన, గృహనిర్వహణ
Mendacious అబద్ధాలపుట్ట
Mendacity అబద్ధం
Mendicancy యాచన
Mercenaries కిరాయి సైనికులు
Mercurial క్షణక్షణానికీ మారిపోయే
Mercury పాదరసం, బుధగ్రహం
Meretricious వికారంగా, ఎబ్బెట్టుగా
Mess around గందరగోళం చేయడం
Metabolism జీవప్రక్రియ
Metaphysics జడవాదం, వేదాంతం, తత్త్వం, అధిభౌతికశాస్త్రం
Mete కొలత, పరిమాణం
Meteor ఉల్క
Meteoric rise అమాంతం ఎదిగిపోవడం
Meteorology వాతావరణశాస్త్రం
Meticulously అతి జాగ్రత్త, అమిత శ్రద్ధ
Metre మీటరు, ఛందస్సు
Metromania పద్యాలు రాయాలనే పిచ్చి
Metropolitan countries పాలకదేశాలు, ప్రధాన దేశాలు
Micro సూక్ష్మ
Micrometer స్వల్పదూరాలు కొలిచే సాధనం
Mid term elections మధ్యంతర ఎన్నికలు
Mid-wife మంత్రసాని
Middlemen మధ్యదళారీలు
Might స్థోమత, శక్తి
Milestone మైలురాయి, ప్రధానఘట్టం
Militants తీవ్రవాదులు
Military clique సైనికముఠా
Military conflagaration యుద్ధజ్వాలలు
Military junta సైనికముఠా
Military-industrial complex సైనిక పారిశ్రామిక సముదాయం
Militate ప్రభావం, అవరోధాలు
Militent సమరశీల
Milk-teeth పాలపళ్ళు
Millennium వెయ్యి సంవత్సరాలు

Millet చిరుధాన్యం/జొన్నలు
Millets జొన్నలు
Millions of people లక్షలాది ప్రజలు
Minatory విధ్వంసం, శిక్ష, బెదిరింపు
Mince no words నిర్మొహమాటంగా, కుండ బద్దలు కొట్టినట్లు, నీళ్ళునమలకుండా
Minced meet కైమా
Mindful of మనసులో పెట్టుకొని
Minimal కనిష్ట
Minster counsellor మంత్రాంగ సలహాదారుడు
Mirage ఎండమావి
Mirthless life ఏ సంతోషమూ ఎరగని జీవితం, నిస్సారమైన బతుకు
MISA (Maintenance of Internal Security Act) ఆంతరంగిక భద్రతాచట్టం
Misadventure దుస్సాహసం
Misanthoropic అమానుషతత్వం
Misappropriate దుర్వినియోగం
Misappropriation of funds నిధుల దుర్వినియోగం
Miscalculations పొరపాటు అంచనా, తప్పుడు అంచనా
Miscarrage గర్భస్రావం, అకాల గర్భవిచ్ఛిత్తి
Misconceptions అపోహలు
Miscreants దుండగులు
Misdemeanour శిక్షార్హమైన స్వల్పనేరం
Misfeasance చట్టబద్ధమైనచర్యను చట్టవిరుద్ధంగా చేయడం
Misinterpretations వక్రభాష్యాలు
Mislead తప్పుదోవపట్టించడం, తప్పుదారి పట్టించడం
Misnomer తప్పుపేరు
Misogymist స్త్రీద్వేషి, నారీద్వేషి
Misplaced optimism గతితప్పిన ఆశావాదం
Misrule దుష్టపాలన
Mistook for ఒకరినిచూసి ఒకరనుకోవడం
Mites లక్కతెగులు
Mitigate తగ్గించడం
Mitigate the sufferings బాధలు నివారించడం/తగ్గించడం
Mixed banking మిశ్రమ బ్యాంకింగ్
Mixed economy మిశ్రమ ఆర్థికవ్యవస్థ
Mobilization of funds నిధుల సమీకరణ
Mockery ఎగతాళి, అపహాస్యం
Mode of production ఉత్పత్తి విధానం
Moderates మితవాదులు
Modesty వినమ్రత, సౌశీల్యం
Modus operandi చేసేతీరు
Modus vivendi తాత్కాలిక ఒప్పందం
Mole cricket చిమ్మట పురుగు
Molesting శీలాపహరణ, అత్యాచారం
Mollify శాంతపరచడం
Momentous అతిముఖ్యమైన, ఘటనాభరితమైన
Momentum వేగం
Monetary ద్రవ్యసంబంధమైన
Monetary crisis ద్రవ్యసంక్షోభం
Money economy ద్రవ్య ఆర్థిక వ్యవస్థ
Money is what money does ద్రవ్యం పనులు చేసేదే ద్రవ్యం, ధన మూలమిదం జగత్
Money lender వడ్డీ వ్యాపారి
Money spinner ఎంతో లాభసాటి విక్రయం, వ్యాపారం
Mongoose ముంగిస
Monitor క్రమబద్ధం చేయడం
Monkeying around with తెలివితక్కువగా వ్యవహరించడం
Monopoly గుత్తాధిపత్యం
Monsoon ఋతుపవనాలు
Monumental చిరస్మరణీయమైన
Moonlighting వెన్నెల
Mooring లంగరువేయుట
Moot a point అంశం చర్చకు లేవనెత్తు, ప్రతిపాదించు
Moot point చర్చనీయాంశం
Mop up శుభ్రంచేయడం, తుడిచిపెట్టడం
Moral power నైతికశక్తి
Moral standards నైతికప్రమాణాలు
Moral stimuli నైతికప్రోత్సాహం
Moral suasion నైతికోద్బోధ
Moratorium తాత్కాలిక వాయిదా
Mordant వ్యంగ్యం, పరిహాసం

More incisive analysis మరింత లోతుగా తరచి చూడడం
More often then not తరచుగా
More or less దాదాపు, ఇంచుమించుగా
More than an historical coincedence చరిత్రలో యాదృచ్ఛిక సంఘటనను మించినది
Moribund civilization అంతరిస్తున్న నాగరికత
Mortality rate మరణాల సంఖ్య
Mortgage తనఖా
Mosaic-virus ఆకు పగులు తెగులు
Most diverse spheres of productive activity అత్యంత వైవిధ్యమైన ఉత్పత్తి కార్యకలాపాల రంగాలు
Most favoured nation clause అత్యంత ప్రాధాన్యతా దేశ నిబంధన
Most significant character విశిష్టలక్షణం
Motathisia మధ్యమమృగాలు
Motherhood మాతృత్వం
Motif ప్రధానమైన అంశం, ఇతివృత్తం
Motion on vote of thanks ధన్యవాదప్రతిపాదన తీర్మానం
Motivation ప్రేరణ
Motive force ప్రేరకశక్తి, చోదకశక్తి
Motive power చలనశక్తి
Motley నానారకాల రంగులు
Motor cade వాహనాల సముదాయం
Motto in life జీవిత నినాదం, లక్ష్యం
Motto of emulation పోటీకి దీక్షా నినాదం
Mountain ranges పర్వతశ్రేణులు
Mounting debt burden పెరుగుతున్న రుణ భారం
Mourning సంతాపం
Mouse మంచు, చిట్టెలుక
Moving ఉద్వేగపూరితమైన
Mow down చంపడం, నిర్మూలించడం
Much has been done ఎంతో కృషి జరగడం, సాధించడం
Much water has flown under the bridge ఎన్నో మార్పులు సంభవించడం
Muck about/around పనిలేకుండా తచ్చాడటం
Muck up చెడగొట్టడం
Muddle along/through తప్పులున్నప్పటికీ సాధించడం
Muffins పలుచని రొట్టెలు, అప్పడాలు
Mugging దాడిచేసి దోచుకోవడం
Mule కంచరగాడిద
Mull over లోతుగా ఆలోచించడం
Multi party system బహుళపార్టీ వ్యవస్థ
Multi-faceted బహుముఖ
Multi-structural society బహుళ నిర్మాణాలు గల సమాజం, బహుళ వ్యవస్థగల సమాజం
Multicellular బహుకణ
Mulitifarious activities వైవిధ్యపూరిత కార్యకలాపాలు, బహుముఖ కార్యకలాపాలు
Mulitilateral బహుళపక్ష
Mulitinational companies బహుళ జాతీయ సంస్థలు, కంపెనీలు
Multiple party system బహుళపక్ష విధానం
Multiplication గుణకారం
Multitude అధికసంఖ్యలో
Mumps గవదబిళ్ళలు
Murk చీకటి, నిరాశ
Murky politics రొచ్చుగుంట రాజకీయాలు
Muscle flexing భుజబల ప్రదర్శన
Muse on (or upon) సావధానంగా పరికించడం
Musk కస్తూరి
Musk melon ఖర్బూజా
Musophobia ఎలుకలంటే భయం
Mustard oil ఆవనూనె
Mustard sawfly ఆకుపురుగు
Muster up courage ధైర్యాన్ని కూడదీసుకొవడం
Mute నిశ్శబ్దంగా, నోరెత్తకుండా
Mutton గొర్రెమాంసం
Mutual enrichment పరస్పరం బలవర్ధకం చేసుకోవడం
Mutual interests పరస్పర ప్రయోజనాలు
Mutual non-agression పరస్పర నిరాక్రమణ
Mutual support పరస్పర అండదండలు
Mutually advantageous cooperation పరస్పర లాభదాయక సహకారం
Muzzle అణచివేత
Myocardial infraction గుండెపోటు

Myopia (short sight) హ్రస్వదృష్టి
Myrobalan కరక్కాయ
Mystical నిగూఢం
Mystical attitude మార్మిక దృక్పథం
Myth కట్టుకథ
Mythical కట్టుకథలు, కల్పితమైన
Mythical threat మిథ్యాప్రమాదం
Mythological monastry పౌరాణిక, పీఠం, ఆరామం

N

Nacromancy భూతవైద్యం
Nacrophilia శవంపై వాంఛ
Naive అమాయకత్వం
Namby pamby దక్షతలేని, అసమర్థతతో కూడిన
Narcotics మాదకద్రవ్యాలు, మత్తుమందులు
Narrative in stories కథాకథన శైలి
Narrow escape కొద్దిలో, తృటిలో తప్పించుకోవడం
Narrow limits సంకుచిత పరిమితులు
Narrow majority తక్కువ మెజారిటీ
Narrow mindedness సంకుచిత మనస్తత్వం
